# ప్రజాభూమి

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com

తెలంగాణ ఎడిటర్ : విప్పల చంద్రశేఖర్ | శుక్రవారం | 29.11.2024 | పేజీలు: 08 | నమూనా సంచిక | వెల : అమూల్యం


అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలి



03

## విద్యార్థులను కన్న బిడ్డల్లా చూడాలి

### పాఠశాలలు, గురుకులాలను తరచూ తనిఖీ చేయాలి

విద్యార్థులకు పరిశుభ్ర వాతావరణంలో పౌష్టికాహారం అందజేయాలి

ప్రభుత్వాన్ని అప్రతిష్ఠ పాల్జేసేందుకు యత్నిస్తే కఠిన చర్యలు

జిల్లా కలెక్టర్లకు సీఎం రేవంత్‌రెడ్డి సూచన

వసతిగృహాల్లో ఫుడ్ పాయిజన్ ఘటనలపై ఆగ్రహం



**ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:**

విద్యార్థులను కన్న బిడ్డల్లా చూడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా కలెక్టర్లకు సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలు, వసతిగృహాలు, గురుకుల పాఠశాల విద్యార్థులను కంటికి రెప్పలా కాపాడాలని తెలిపారు. పిల్లలకు పరిశుభ్రమైన వాతావరణంలో పౌష్టికాహారం అందించడంలో ఎటువంటి అలక్ష్యానికి తావు ఇవ్వవద్దని ఆదేశించారు. విద్యార్థులకు అందించే ఆహారానికి సంబంధించి చోటుచేసుకుంటున్న ఘటనలపై ముఖ్యమంత్రి పలుమార్లు సమీక్షించారు. కలెక్టర్లు తరచూ పాఠశాలల, వసతిగృహాలు, గురుకుల పాఠశాలలను తనిఖీ చేయాలని.. అనంతరం అందుకు సంబంధించిన నివేదికలను సమర్పించాలని సీఎం

మిగతా 2లో..

2

## గురుకులాలు, హాస్టళ్లలో ఫుడ్ సేఫ్టీ కమిటీలు

- ఉత్తర్వులు జారీ చేసిన తెలంగాణ ప్రభుత్వం
- విద్యా సంస్థల్లో ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించాలని ఆదేశం
- ఫుడ్ సేఫ్టీ కమిటీల్లో హెడ్ మాస్టర్‌తో పాటు మరో ఇద్దరు
- వంటకు ముందు స్టోర్ రూం, కిచెన్‌ను పరిశీలించాలని సూచన



## కేటీఆర్ మిడిమిడి జ్ఞానంతో మాట్లాడుతున్నారు

బీఆర్ఎస్ తీరును చూసి ప్రజలు అసహ్యించుకుంటున్నారు

బీఆర్ఎస్ మోసపూరిత విధానాలను కాంగ్రెస్ కాపీ కొడుతోంది

కుటుంబపాలన, అవినీతి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల సిద్ధాంతాలు

కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్ కేసులు ఏమయ్యాయ్?

కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

**ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:**

మిడిమిడి జ్ఞానంతో కేటీఆర్ మాట్లాడుతున్నారంటూ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మండిపడ్డారు. కేటీఆర్ ట్వీట్‌పై ఆయన స్పందిస్తూ.. 'గురివింద గింజ తరహాలో.. బీఆర్ఎస్ పార్టీ వ్యవహరిస్తున్న తీరును చూసి ప్రజలు అసహ్యించుకుంటున్నారు. బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచిన వారికి కాంగ్రెస్‌లోకి.. చేతి గుర్తుపై గెలిచిన వారికి గులాబీ పార్టీలోకి పంపించుకుని.. మంత్రిపదవులు తీసుకున్నప్పుడు.. ఎవరు? ఎవరితో కలిసినట్లో.. కేటీఆర్ చెప్పగలరా?' అంటూ ప్రశ్నించారు. 'మేం గిల్లినట్లు చేస్తాను.. మీరు ఏడ్చినట్లు చేయండన్న తెరచాటు ఒప్పందంతో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు సంయుక్తంగా పనిచేస్తున్నాయి. పదేళ్ల

మిగతా 2లో..

## మంత్రి కొండా సురేఖకు బిగ్ షాక్

- కొండా సురేఖ ఆరోపణలపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని నాగార్జున పిటిషన్
- అక్కినేని నాగార్జున పిటిషన్‌ను పరిగణలోకి తీసుకున్న కోర్టు
- కేసు నమోదుకు ఆదేశాలు జారీ



2

## విద్యార్థుల మీద రాజకీయాలొద్దు

- రాజకీయం చేసే విధంగా కొందరు వ్యవహరిస్తున్నారు
- విద్యార్థి నాయకుడిగా సమస్యలపై నాకు అవగాహన ఉంది
- అధికారులు 15 రోజులకోసారి సందర్శించి నివేదిక రూపొందించాలి
- మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్
- జ్యోతిబాపూలే గురుకులంలో ఆకస్మిక తనిఖీ



2



## అరెస్ట్ చే స్తే జైల్లో కూర్చుని కథలు రాసుకుంటా

- నేను ఎవరికీ భయపడటం లేదు
- సినిమా షూటింగ్‌లో బిజీగా ఉండి పోలీసుల విచారణకు రావడంలేదు
- వివాదాస్పద డైరెక్టర్ రాంగోపాల్ వర్మ

2



## నా కొడుక్కి సంబంధం లేదు

- మా కంపెనీ అని నిరూపిస్తే.. మీకే కంపెనీని రాసిస్తాను
- బీఆర్ఎస్ పార్టీపై బురదచల్లే ప్రయత్నం చేయొద్దు
- ఇథనాల్ కంపెనీకి బీఆర్ఎస్ పార్టీకి సంబంధం లేదు
- కాంగ్రెస్‌ది అటెన్షన్ డైవర్షన్ పాలిటిక్స్
- మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

2

## దిలావర్‌పూర్‌కు వస్తే తేల్చుకుందాం

అనుమతులు ఇచ్చింది కేసీఆర్, కేటీఆరే

ఆందోళన జరుగుతున్న చోటుకే వెళ్లి అనుమతులు ఎవరిచ్చారో అడుగుదాం

హాస్టళ్లలో జరుగుతున్న వరుస ఘటనలపై కుట్ర దాగి ఉంది

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు మంత్రి సీతక్క సవాల్




2



## కేటీఆర్ క్షమాపణలు చెప్పాల్సిందే

- సిరిసిల్ల కలెక్టర్‌పై కేటీఆర్ అనుచిత వ్యాఖ్యలను ఖండించిన ఐఏఎస్ ఆఫీసర్స్ అసోసియేషన్
- అధికారి గౌరవాన్ని దెబ్బతీసే విధంగా కించపర్చడ సరికాదు
- కేటీఆర్ వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలి
- ఐఏఎస్ ఆఫీసర్స్ అసోసియేషన్

2

## పార్లమెంటును తప్పదోవ పట్టించడం సిగ్గుచేటు

కేంద్రం, పార్లమెంటుకు ఒకటి చెప్పి మరొకటి అమలు చేస్తున్నారు

మూసీ ప్రాజెక్టుపై రాష్ట్ర ప్రభుత్వం వాస్తవాలు దాచిపెడుతోంది

మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు



2

# విద్యార్థులను కన్న బిడ్డల్లా చూడాలి

(మొదటి పేజీ తరువాయి)

కలెక్టర్లను ఆదేశించారు. పలుమార్లు ఆదేశాలు ఇచ్చినా పొరపాట్లు చోటుచేసుకుంటుండంపై సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు ఆహారం అందించే విషయంలో ఉదాశీనంగా వ్యవహరించే అధికారులు, సిబ్బందిపై చర్యలు తప్పవని సీఎం హెచ్చరించారు. విద్యార్థులకు ఆహారం అందించే విషయంలో ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు రుజువైతే వారిని ఉద్యోగాల నుంచి తొలగించేందుకు వెనుకాడమని సీఎం స్పష్టం చేశారు. విద్యార్థులకు మంచి విద్య అందించాలనే ఉద్దేశంతో వేల సంఖ్యలో ఉపాధ్యాయుల నియామకాలు చేపట్టడంతో పాటు వారికి పౌష్టికాహారం అందించేందుకు డైట్ ఛార్జీలు పెంచిన విషయాన్ని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గుర్తు చేశారు.. విద్యార్థుల విషయంలో తాము సానుకూల నిర్ణయాలు తీసుకుంటున్నప్పటికీ కొందరు ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేసేందుకు ప్రయత్నిస్తున్నారని, అటువంటి శక్తుల విషయంలో కఠినంగా వ్యవహరిస్తామని, బాధ్యులైన వారిని చట్టప్రకారం శిక్షిస్తామని సీఎం హెచ్చరించారు.



వసతిగృహాల్లో ఆహారం విషయంలో కొందరు ఉద్దేశపూర్వకంగా పుకార్లు సృష్టించడంతో పాటు లేని వార్తలను ప్రచారం చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రుల్లో భయాందోళనలు సృష్టిస్తున్నారని వారిపైనా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను సీఎం ఆదేశించారు.

# విద్యార్థుల మీద రాజకీయాలొద్దు

**ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:**

విద్యార్థుల మీద రాజకీయం చేయవద్దని, విద్యార్థి నాయకుడిగా సమస్యలపై అవగాహన ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇవాళ సిద్దిపేటలో మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటించారు. జ్యోతిబాపూలే గురుకులాన్ని జిల్లా కలెక్టర్ మను చౌదరితో కలిసి ఆకస్మిక తనిఖీ చేశారు. కిచెన్, ఆహార పదార్థాలను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. విద్యార్థులతో మాట్లాడి సమస్యలు తెలుసుకుని పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. తెలంగాణ గురుకులాలు, హాస్టళ్లలో గతం కంటే మెరుగైన విధంగా వసతులు ఉన్నాయని తెలిపారు. గురుకులాలు, హాస్టళ్ళ పర్యవేక్షణ కోసం జిల్లా కలెక్టర్లు ,అడిషనల్ కలెక్టర్‌లు శాఖల అధికారులతో కమిటీ వేస్తున్నామన్నారు. అధికారులు ప్రతి 15 రోజులకు ఒకసారి సందర్శించడం నివేదిక రూపొందించడం లాంటివి చేయాలని ఆదేశించారు. ఎక్కడ ఫుడ్ పాయిజన్ అవకాశమే లేకుండా అన్ని



రకాలుగా శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం కాస్మొటిక్, డైట్ చార్జీలు పెంచిందన్నారు. రాజకీయం చేసే విధంగా కొందరు వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి ఏమైనా సూచనలు చేయాలంటే చేయండి అంతేకానీ.. విద్యార్థుల మీద రాజకీయం చేయవద్దన్నారు. విద్యార్థి నాయకుడిగా నాకు సమస్యలపై అవగాహన ఉందని మంత్రి తెలిపారు.

# గురుకులాలు, హాస్టళ్లలో ఫుడ్ సేఫ్టీ కమిటీలు

**ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:**

పాఠశాలలు, గురుకులాలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు నాణ్యమైన ఆహారాన్ని అందించే దిశగా తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. స్కూళ్లు, గురుకులాలు, సంక్షేమ వసతి గృహాలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో ఫుడ్ సేఫ్టీ కమిటీల ఏర్పాటుకు నిర్ణయం తీసుకుంది. విద్యా సంస్థల్లో ఆహార పదార్థాల నాణ్యతను ఫుడ్ సేఫ్టీ కమిటీలు పరిశీలించనున్నాయి. విద్యా సంస్థల్లో స్కూల్ హెడ్ మాస్టర్, గురుకుల్లాలో వార్డెన్‌తో పాటు మరో ఇద్దరు ఈ కమిటీలో ఉంటారు. వీరు ప్రతిరోజూ వంట చేయడానికి ముందు స్టోర్ రూం, కిచెన్‌ను పరిశీలించాలని ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. అలాగే వంటకాలను రుచి చూసి నాణ్యతను నిర్ధారించాలని పేర్కొంది. ఆ తర్వాతే పిల్లలకు ఆహారం పెట్టాలని ఉత్తర్వుల్లో తెలిపింది. అలాగే.. ఆహార పదార్థాల ఫోటోలను ఉన్నతాధికారులకు పంపించాలని ప్రభుత్వం నియమ నిబంధలను పెట్టింది. రాష్ట్రంలో కొన్ని రోజుల నుంచి వివిధ విద్యా సంస్థలు, గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ కేసులు నమోదవుతుండటం గమనార్హం. ఇటీవలే ఓ విద్యార్థి కూడా మృతి చెందాడు. ఈ నేపథ్యంలోనే తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తమై ఈ నిర్ణయం తీసుకుంది. ఈ విషయంలో ఎట్టి పరిస్థితుల్లో రాజీ పడొద్దని అధికారులకు ప్రభుత్వం సూచించింది. ఆహార పదార్థాలకు సంబంధించి.. నాణ్యమైన, పౌష్టికమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని తెలిపింది. 2011 నుంచి ఈ కమిటీలు ఉన్నాయి.. మరోవైపు విద్యాశాఖ కార్యదర్శి, ఇతర అధికారులు స్కూళ్లు, గురుకులాలు, సంక్షేమ వసతి గృహాలు సందర్శించి.. అక్కడ మధ్యాహ్నం భోజనం వడ్డించే తీరు, మిగతా అంశాలను పరిశీలించారు. అనంతరం.. నివేదికలను ప్రభుత్వానికి పంపించనున్నారు.



# పదో తరగతి మార్కుల విధానంలో మార్పులు

**ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:**

తెలంగాణలో పదో తరగతి మార్కుల విధానంలో రాష్ట్ర ప్రభుత్వం కీలక మార్పులు చేసింది. ప్రస్తుతం పదో తరగతిలో 20 ఇంటర్నల్ మార్కులు, 80 మార్కులకు ఫైనల్ పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఈసారి ఇంటర్నల్ మార్కుల విధానాన్ని ప్రభుత్వం పూర్తిగా రద్దు చేసింది. ఇకపై 100 మార్కులకు ఫైనల్ పరీక్షలు జరగనున్నాయి. 202425 విద్యా సంవత్సరం నుంచి ఈ నూతన విధానం అమల్లోకి వస్తుందని విద్యాశాఖ ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈ మార్పులకు అనుగుణంగా పరీక్షలు జరిగే సమయంలో విద్యార్థులకు ఇచ్చే ఆన్సర్ షీట్‌స్‌లోనూ ప్రభుత్వం మార్పులు చేసింది. ఫిజిక్స్, బయాలజీ సబ్జెక్టులకు 12 పేజీల ఆన్సర్ బుక్‌లెట్స్ ఇవ్వనుంది. మిగతా సబ్జెక్టులకు 24 పేజీల ఆన్సర్ బుక్‌లెట్‌స్‌ను ఇవ్వాలని నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు విద్యార్థులకు సమాచారం ఇవ్వాలని అన్ని జిల్లాల విద్యాశాఖ అధికారులకు విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసింది.



# దిలావర్‌పూర్‌కు వస్తే తేల్చుకుందాం

**ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు మంత్రి సీతక్క సవాల్ విసిరారు. నిర్మల్ జిల్లాలోని దిలావర్‌పూర్‌కు రావాలని, ఇథనాల్ పరిశ్రమకు అనుమతులు ఎవరిచ్చారో అక్కడే తేల్చుకుందామన్నారు. అన్ని అనుమతులు ఇచ్చింది కేసీఆర్, కేటీఆరేనని ఆరోపించారు. కేటీఆర్ ఎక్కడెక్కడో తిరగడం వృథా అని, ఆందోళన జరుగుతున్న ప్రాంతానికే వెళ్దామన్నారు. ఎవరు అనుమతులు ఇచ్చారో అక్కడే తేల్చుదామన్నారు. సచివాలయంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ... ఇథనాల్ కంపెనీకి గత ప్రభుత్వం అనుమతులిచ్చే నాటికి కంపెనీ డైరెక్టర్‌గా తలసాని శ్రీనివాస్ యాదవ్ తనయుడు తలసాని సాయి ఉన్నట్లు తెలిపారు. ఇథనాల్ కంపెనీ మరో డైరెక్టర్‌గా పుట్టా సుధాకర్ తనయుడు ఉన్నట్లు చెప్పారు. పుట్టా సుధాకర్, తలసాని శ్రీనివాస్ యాదవ్ వియ్యంకులని గుర్తు చేశారు. గతంలో గ్రామసభను నిర్వహించకుండానే ఇథనాల్ కంపెనీకి అనుమతులు ఇచ్చారని ఆరోపించారు. దిలావర్‌పూర్‌కు వచ్చేందుకు కేటీఆర్ సిద్ధమా? కాదా? చెప్పాలన్నారు. హాస్టళ్లలో వరుసగా జరుగుతున్న సంఘటనల వెనుక కుట్ర ఉందని భావిస్తున్నట్లు చెప్పారు. కుట్రలపై విచారణ జరిపి కుట్రదారులను బయటపెడతామని హెచ్చరించారు. కుట్రలకు పాల్పడే అధికారులపై క్రిమినల్ చర్యలు పెడతామన్నారు. అవసరమైతే అధికారులను సర్వీసుల నుంచి తొలగిస్తామని స్పష్టం చేశారు. అన్ని విషయాలను ఆధారాలతో బయటపెడతామన్నారు. హాస్టళ్లలోని ఘటనల వెనుక తమకు అనుమానాలు ఉన్నాయని తెలిపారు.



# పార్లమెంటును తప్పుదోవ పట్టించడం సిగ్గుచేటు

**ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:**

పార్లమెంటును రాష్ట్ర ప్రభుత్వం తప్పుదోవ పట్టించడం సిగ్గుచేటని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. గురువారం ఆయన తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడారు. 'మూసీ ప్రాజెక్టుపై రాష్ట్రప్రభుత్వం వాస్తవాలు దాచిపెడుతోంది. కేంద్రం, పార్లమెంటుకు ఒకటి చెప్పి మరొకటి అమలు చేస్తున్నారు. 2013 భూ సేకరణ చట్టాన్ని అమలు చేస్తున్నట్లు పార్లమెంటుకు చెప్పారు. దేశంలో ఏ ప్రాజెక్టులోనైనా నిర్వాసితులను ఆదుకోవాలని 2013లో చట్టం తీసుకొచ్చారు. దానికంటే మెరుగైన చట్టం అమలు చేస్తే ఆయా రాష్ట్రాలు సొంతంగా కొత్త చట్టాలు తెచ్చుకునే వెసులుబాటు కల్పించారు. దీంతో బీఆర్ఎస్ హయాంలో మరింత మెరుగ్గా 2014లో భూసేకరణ చట్టం తీసుకువచ్చాం. నేడు అదే రాష్ట్రంలో అమలులో ఉంది. ఎన్యుమరేషన్ తర్వాత 60 రోజుల గడువు ఇచ్చి పత్రికల్లో నోటిఫికేషన్ ఇవ్వాలి. అభ్యంతరాలు పరిగణనలోకి తీసుకొని మరో 30 రోజుల గడువు ఇస్తూ పీడీ నోటిఫికేషన్ ఇవ్వాలి. అభ్యంతరాలు నివృత్తి చేసిన తర్వాత ప్రక్రియ మొదలుపెట్టాలి. ప్రస్తుతం ఎన్యుమరేషన్ జరగలేదు.. పీడీ నోటిఫికేషన్ ఇవ్వలేదు. డీపీఆర్ లేదు.. లబ్ధిదారులను గుర్తించలేదు' అని హరీశ్‌రావు విమర్శించారు.

# మంత్రి కొండా సురేఖకు బిగ్ షాక్

**ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:**

మంత్రి కొండా సురేఖకు మరో దెబ్బ తగిలింది. సినీ నటుడు అక్కినేని నాగార్జున వేసిన పిటిషన్‌ను నాంపల్లి కోర్టు పరిగణనలోకి తీసుకుంది. ఈ క్రమంలో.. వెంటనే కొండా సురేఖపై కేసు నమోదు చేయాలని పోలీస్ శాఖకు ఆదేశాలు జారీ చేసింది. మంత్రి కొండా సురేఖ చేసిన ఆరోపణల మీద క్రిమినల్ చర్యలు చేపట్టాలని నాగార్జున నాంపల్లి కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అక్కినేని నాగార్జున కుటుంబంపై మంత్రి కొండా సురేఖ అనుచిత వ్యాఖ్యలు చేసిన సందర్భంలో క్రిమినల్ చర్యలు తీసుకోవాలని నాగార్జున పిటిషన్ వేశారు. ఈ క్రమంలో వాదనలు జరగగా.. కొండా సురేఖపై నాగార్జున వేసిన పరువు నష్టం పిటిషన్‌ను ప్రజాప్రతినిధుల కోర్టు పరిగణనలోకి తీసుకుంది. కొండా సురేఖకు సమన్లు జారీ చేసిన కోర్టు.. 356 బీఎన్ఎస్ యాక్ట్ కింద మంత్రి సురేఖపై నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టు కేసు నమోదు చేసింది. అంతేకాకుండా.. డిసెంబర్ 12 తేదీన హాజరు కావాలని కోర్టు ఆదేశాలు జారీ చేసింది. అక్కినేని నాగచైతన్య, సమంతల విడాకుల విషయంలో గతంలో మంత్రి సురేఖ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. ఈ క్రమంలో.. నాంపల్లి కోర్టులో నాగార్జున పరువు నష్టం దావా దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపి కోర్టు మంత్రి కొండా సురేఖకు సమన్లు పంపించింది. కాగా.. ఈ విషయంలో తాను చేసిన వ్యాఖ్యలకు గానూ సమంతకు మంత్రి క్షమాపణలు చెప్పారు.





# కేటీఆర్ మిడిమిడి జ్ఞానంతో మాట్లాడుతున్నారు

(మొదటి పేజీ తరువాయి)

పాటు బీఆర్ఎస్ అనుసరించిన మోసపూరిత విధానాలనే.. ఇవాళ కాంగ్రెస్ కాపీ కొట్టి ఏడాదిగా అనుసరిస్తున్న మాట వాస్తవం కాదా? కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్ మొదలైన బీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన కుంభకోణాలు, కేసుల విషయంలో పురోగతి లేకపోవడం.. ఎవరితో ఎవరు కలిసున్నారని చెబుతోంది?'' అంటూ దుయ్యబట్టారు. 'రైతులను మోసం చేయడంలో, నిరుద్యోగ యువతను నడిరోడ్డుపై నిలబెట్టడంలో, ప్రజల మధ్య విభేదాలు రెచ్చగొట్టడంలో, హిందూ సమాజాన్ని నిట్టనిలువునా చీల్చడంలో, కుటుంబ పాలనను ప్రోత్సహించడంలో.. అవినీతిని పెంచి పోషించడంలో.. బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాల ఆలోచన, పరిపాలనలో సారూప్యతను చూస్తే ఎవరు, ఎవరి చేతుల్లో ఉన్నారో, ఎవరు సంగీతం వాయిస్తే.. ఎవరు డాన్స్ చేస్తున్నారో ప్రజలకు ఈపాటికే అర్థమైపోయింది. బీజేపీ ఒక సిద్ధాంతం ఆధారంగా ఎదిగిన పార్టీ. జాతీయవాదం, అంత్యోదయ వంటి నినాదాలతో పనిచేసే పార్టీ మాది. కుటుంబపాలన, అవినీతి వంటివి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ సిద్ధాంతాలు. అందుకే ఎవరికి ఎవరు దోస్తులనేది తెలంగాణ సమాజానికి తెలిసిపోయింది. రాజకీయ అస్తిత్వాన్ని కోల్పోతున్న సందర్భంలో.. ఏదో ఒకటి మాట్లాడి వార్తల్లో ఉండాలనుకునే మనస్తత్వాలకు ప్రజలే సరైన బుద్ధి చెబుతారు.' అంటూ కిషన్‌రెడ్డి కౌంటర్ ఇచ్చారు.



# నా కొడుక్కి సంబంధం లేదు

**ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:**

దిలావర్పూర్ ఇథనాల్ ఫ్యాక్టరీ అంశంపై మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇథనాల్ కంపెనీతో తమ కుటుంబానికి ఎలాంటి సంబంధం లేదన్నారు. అలాగే, దీనిపై ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే తలసాని మీడియాతో మాట్లాడుతూ..'ఇథనాల్ ఫ్యాక్టరీ అంశంలో నా కుమారుడికి సంబందం ఉందని పీసీసీ అధ్యక్షుడు, మంత్రి సీతక్క ఆరోపణలు చేశారు. ఇథనాల్ కంపెనీతో మా కుటుంబానికి సంబంధం లేదు. ఇథనాల్ కంపెనీ వద్దు అని అక్కడి గ్రామస్తులు ధర్నాలు చేస్తున్నారు. దీనిపై ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలి. రాజమండ్రి దగ్గర ఒక డిస్టిలరీస్ కంపెనీలో 8 మంది డైరెక్టర్లలో ఒకరిగా నా కొడుకు ఉన్నాడు. 2016లోనే డిస్టిలరీస్ కంపెనీ డైరెక్టర్‌గా నా కుమారుడు రాజీనామా చేశాడు. ఆ పేపర్లను పట్టుకుని మాపై అసత్య ప్రచారం చేస్తున్నారు. నా కుటుంబానికి చెందిన కంపెనీ అని నిరూపిస్తే మీకే కంపెనీని రాసిస్తాను. బీఆర్ఎస్ పార్టీపై బురదచల్లే ప్రయత్నం చేస్తున్నారు. దిలావర్‌పూర్ గ్రామ ప్రజలకు ప్రభుత్వం సమాధానం చెప్పాలి. రాజకీయాల్లో విమర్శలు.. ప్రతి విమర్శలు సహజం. ఇథనాల్ కంపెనీకి గత రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధం లేదు. ఇథనాల్ కంపెనీ పర్మిషన్లు కేంద్ర ప్రభుత్వం ఇస్తుంది. లగచర్లలో కేటీఆర్ కుట్ర చేశారని ప్రభుత్వం ఆరోపణలు చేసింది. రాష్ట్రంలో అటెన్షన్ డైవర్షన్ పాలిటిక్స్ నడుస్తున్నాయి. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి సంవత్సరం అయింది. రాష్ట్ర ప్రజలు ఇబ్బందుల్లో ఉన్నారు అంటూ కామెంట్స్ చేశారు.



## అరెస్ట్ చేస్తే జైల్లో కూర్చుని
# కథలు రాసుకుంటా



**ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:**

అజ్ఞాతంలో ఉన్న వివాదాస్పద దర్శకుడు రామ్ గోపాల్ వర్మ కోసం ఏపీ పోలీసులు గాలిస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఆయన ఒక వీడియో విడుదల చేశారు. తాను ఎవరికీ భయపడటం లేదని, సినిమా షూటింగ్‌లో బిజీగా ఉండడంతోనే పోలీసుల విచారణకు రావడంలేదని వివరించారు. తాజాగా మరోసారి ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తన కోసం పోలీసులు వెతకడంపై ఆర్‌జీవీ కీలక వ్యాఖ్యలు చేశారు. తాను ఎక్కడికి పారిపోలేదన్నారు. ఒకవేళ తనను పోలీసులు అరెస్ట్ చేస్తే, జైల్లో కూర్చుని కథలు రాసుకుంటానని చెప్పుకొచ్చారు. అలాగే ఒంగోలు పోలీసులు తనను అరెస్టు చేయడానికి రాలేదన్నారు. వాళ్లు కనీసం తన ఆఫీస్‌లోకి కూడా రాలేదని తెలిపారు. తాజా పరిస్థితుల నేపథ్యంలో పలువురు తనకు ఫోన్ చేసి పరామర్శించడం చేస్తున్నారని, అది నచ్చకే ఫోన్ స్విచ్ఛాఫ్ చేశానని చెప్పుకొచ్చారు.

# కేటీఆర్ క్షమాపణలు చెప్పాల్సిందే

**ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:**

సిరిసిల్ల కలెక్టర్ పై కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను ఐఏఎస్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఖండించింది. సివిల్ సర్వీసెస్‌లో ముఖ్యమైన పదవిలో ఉన్న అధికారి ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసే విధంగా మాట్లాడటం తగదని వ్యాఖ్యానించింది. ఓ జిల్లా కలెక్టర్‌ను వ్యక్తిగతంగా లక్ష్యంగా చేసుకుని కించపరిచేలా మాట్లాడటాన్ని తప్పుబట్టింది.సిరిసిల్ల కలెక్టర్ పై కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను ఐఏఎస్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఖండించింది. సివిల్ సర్వీసెస్‌లో ముఖ్యమైన పదవిలో ఉన్న అధికారి ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసే విధంగా మాట్లాడటం తగదని వ్యాఖ్యానించింది. ఓ జిల్లా కలెక్టర్‌ను వ్యక్తిగతంగా లక్ష్యంగా చేసుకుని కించపరిచేలా మాట్లాడటాన్ని తప్పుబట్టింది. కేటీఆర్ తన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని.. సిరిసిల్ల కలెక్టర్‌కు కేటీఆర్ వెంటనే క్షమాపణలు చెప్పాలని ఐఏఎస్ ఆఫీసర్స్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. మరోవైపు.. సిరిసిల్ల జిల్లా కలెక్టర్‌పై కేటీఆర్ చేసిన అవమానకరమైన, నిరాధార ఆరోపణలను.. దుర్భాషలాడటాన్ని తెలంగాణ ఐపీఎస్ అధికారుల సంఘం తీవ్రంగా ఖండించింది. కేటీఆర్ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసింది. జిల్లా కలెక్టర్ విధులను రాజకీయంగా వక్రీకరించే ప్రయత్నాలు సరికాదని తెలిపింది. సివిల్ సర్వీస్ అధికారిపై చేసిన విమర్శలు, నిరాధార ఆరోపణలు ప్రజస్వామ్య వ్యవస్థలపై చెడు ప్రభావాన్ని చూపిస్తాయని స్పష్టం చేసింది. సివిల్ సర్వీస్ అధికారుల గౌరవం కాపాడటానికి తాము అండగా నిలబడతామని తెలిపింది. కేటీఆర్ తన ఆరోపణలను వెనక్కి తీసుకోవాలని కోరింది. వ్యవస్థల గౌరవాన్ని, రాజ్యాంగం ద్వారా కల్పించిన న్యాయబద్ధతను గౌరవించే విధంగా వ్యవహరించాలని తెలంగాణ ఐపీఎస్ అధికారుల సంఘం సూచించింది.









ప్రజాభూమి

# విలీన గ్రామాలకు అన్ని సమస్యలే

**ప్రజా భూమి ప్రతినిధి రాజన్న సిరిసిల్ల :**

జిల్లా లో విలీన గ్రామాల సమస్యలు అన్ని చుట్టు ముట్టుతున్న పట్టించుకునే వారు లేరుమున్సిపల్ విలీన గ్రామాల అసెస్మెంట్ గురించి. తిప్పి తిప్పి సంపుతుర్రు అంటూ వాపోతున్నారు2018 లో సిరిసిల్ల మున్సిపాలిటీలో ఏడు గ్రామాలను విలీనం చేయడం జరిగింది. తర్వాత ఇట్టి విలీన గ్రామాలలో ఎవరైనా ఇల్లు మార్పిడి చేసుకోవాలంటే సబ్ రిజిస్టర్ అసెస్మెంట్ కాపీ మున్సిపాలి నుండి తెచ్చినట్లయితే మాత్రమే ట్రాన్సాక్షన్ చేయడం జరుగుతుంది విలీన గ్రామాల ప్రజలు ఇట్టి అసెస్మెంట్ కాపీ కొరకు దరఖాస్తు పెట్టుకోగా మీ మున్సిపల్ అధికారులు ముఖ్యంగా రగుడు, పెద్దూరు చిన్న బోనాల ముష్టి పెల్లి మరికొన్ని మున్సిపల్ గ్రామాలలో గ్రామా రికార్డ్స్ లేవు అని ఇవ్వడం లేదు. దీనితో అనేకమంది ప్రజలు ఇల్లు మార్పిడి చేసుకోవాలంటే ఇబ్బంది పడుతున్నారు వారందరికీ ఇబ్బంది లేకుండా అసెస్మెంట్ కాపీ ఇప్పించవలసిందిగా సిరిసిల్ల మున్సిపాల్ కమిషనర్ ను కలిసి భారతీయ జనతా పార్టీ తరపున వంగ అనిల్ కుమార్ గౌడ్ వినతి పత్రం ఇచ్చారు



# పాఠశాలను తనిఖీ చేసిన వేములవాడ ఎంఈఓ

**ప్రజా భూమి ప్రతినిధివేములవాడ:**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని మహాత్మా గాంధీ జ్యోతి బాపులే బైపాస్ రోడ్ ని బాలికల ఉన్నత పాఠశాలను మండల విద్యాధికారి బన్నాజీ తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా కిచెన్ షెడ్, వంటసామాగ్రి, కూరగాయలు, వండిన పదార్థాలను తనిఖీ చేశారు. తర్వాత పాఠశాల ప్రిన్సిపల్ శ్యామలకి తగు సలహాలు సూచనలు అందజేశారు. మండల విద్యాధికారితో పాటు పట్టణ సిఆర్పిలు ఆకుల శ్రీనివాస్, నగేశ్ ఉన్నారు.



# రాష్ట్రంలో వరుస ఫుడ్ పాయిజన్ ఘటనలకు ఎస్ఎఫ్ఎస్ఐ ఆధ్వర్యంలో నిరసన

**ప్రజా భూమి ప్రతినిధి వేములవాడ:**

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఎస్ఐ వేములవాడ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా వరుస ఫుడ్ పాయిజన్ ఘటనలకు నిరసనగా వేములవాడలోని తెలంగాణ చౌక్లో విద్యార్థులతో కలిసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఎస్ఐ జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో రోజురోజుకు ప్రభుత్వ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ కేసులు వెలుగు చూస్తున్న ప్రభుత్వం కనీసం స్పందించడం లేదని అన్నారు.

# అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలి

**'క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్' ద్వారా నేరస్తులకు శిక్ష పడేవిదంగా కృషి చేయాలి:జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్.**

**ప్రజా భూమి ప్రతినిధి రాజన్న సిరిసిల్ల:**



గురువారం రోజున జిల్లా పోలీస్ కార్యాలయం నందు గల మినీ కాన్ఫరెన్స్ హాలులో సిరిసిల్ల సబ్ డివిజన్ పోలీస్ అధికారులతో నేర సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేసిన జిల్లా ఎస్పీ.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..ప్రతి కేసులో 'క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్' ద్వారా నేరస్తులకు శిక్ష పడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు. కేసుల విచారణలో జాప్యం చేయకుండా పోలీస్ అధికారులంతా బాధ్యతగా వ్యవహరించాలని,పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ బాధితులకు న్యాయం చేకూరేలా పనిచేయాలని తెలిపారు.ప్రాసిక్యూషన్ లో భాగంగా కోర్టు వారు జారిచేసిన నాన్ బెయిలబుల్ వారెంట్లను నిందితులపై లేదా తప్పించుకుని తిరుగుతున్న నేరస్తులపై అమలుపరచడానికి అధికారులు అందరూ కృషి చేయాలని సూచించారు.ప్రతి పోలీస్ పోలీస్ స్టేషన్ల పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులను గుర్తించి వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తూ చర్యలు తీసుకోవాలని,నిషేధిత గంజాయి, పీడీఏస్ బియ్యం అక్రమరవాణా,జూదం లాంటి కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.జిల్లా వ్యాప్తంగా గంజాయి రవాణా చేసే వ్యక్తులతో పాటు గంజాయిని సేవించే వారిని గుర్తించి కేసులు నమోదు చేసి కఠినచర్యలు తీసుకోవాలని సూచించారు.పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి(బ్లాక్ స్పాట్స్),వాటి నివారణకై సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. ట్రాఫిక్ నియమాలను పాటించకుండా మద్యం సేవించి వాహనాలను నడుపుతూ,ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేయాలని సూచించారు.

ఈ సమావేశంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సి.ఐ లు కృష్ణ, మొగిలి, శ్రీనివాస్, మధుకర్, శ్రీలత, ఎస్.ఐ లు ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

### కెసిఆర్ నగర్ ప్రజలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో

# ఓటు హక్కు కల్పించాలి

**సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు రమేష్ చంద్ర డిమాండ్**

**ప్రజా భూమి ప్రతినిధి, తంగళ్ళపల్లి:**




తంగళ్ళపల్లి మండలం కెసిఆర్ నగర్ ప్రజలకు స్థానిక సంస్థలలో ఓటు హక్కు కల్పించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రధాన ద్వారం వద్ద ధర్నా చేపట్టి నిరసన వ్యక్తం చేశారు.గురువారం ఉదయం 10:30 గంటల సమయంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు రమేష్ చంద్ర మాట్లాడుతూ గత కొద్ది సంవత్సరాలుగా కేసీఆర్ నగర్లో సుమారు 12 వందల కుటుంబాలు నివాసం ఉంటున్నారని అన్నారు. గత అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో కెసిఆర్ నగర్ కాలనీ వాసులకు బూత్ లు కేటాయించి ఓటు హక్కు కల్పించాలని తెలిపారు. కానీ స్థానిక సంస్థల్లో ఓటు హక్కు కల్పించకపోవడని తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు. కాలనీ వాసుల వద్ద నుండి ఇంటి పనులు, నల్ల బిల్లులు వసూలు చేస్తున్నారని కానీ భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును మాత్రం కల్పించడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేశారు. అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం సిరిసిల్ల లోని నిరుపేద ప్రజల కోసం మండపల్లి శివారులో కేసీఆర్ నగర్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కట్టించారని కెసిఆర్ నగర్ అని ఉండడమే ఇక్కడ ప్రజలకు శాపంగా మారిందని పేర్కొన్నారు.అందుకే ఇక్కడి ప్రజల పైన కక్ష సాధింపు చర్యలు చేపడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మాకు ఓటు హక్కు కల్పించకుండా ఇబ్బందులకు గురి చేస్తుందని ఆరోపించారు. ఇప్పటికైనా కెసిఆర్ నగర్ ను ఏదో ఒక గ్రామపంచాయతీలలో విలీనం చేయాలని అన్నారు. కేసీఆర్ నగర్ లో సుమారు 4 వేలకు పైచిలుకు ఓటర్ల కు ఓటు హక్కు కల్పించే విధంగా ప్రభుత్వం,జిల్లా కలెక్టర్ చొరవ చూపి మాకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. లేదంటే కాలనీవాసులతో ఓటు హక్కు కల్పించేంతవరకు పోరాటాలు చేస్తామని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గోవిందు లక్ష్మణ్, పులి నాగరాజు, హేమంత్, ఎండి బాబా, ముజ్జు, సతీష్ నాగనాథ్, సోహెల్ తదితరులు కాలనీవాసులు పాల్గొన్నారు.

# విద్యార్థుల మరణాల పై సమగ్ర విచారణ జరిపించాలి!

**రాష్ట్ర సహాయ కార్యదర్శి బామండ్లపల్లి యుగంధర్**

**ప్రజా భూమి ప్రతినిధి కరీంనగర్ :**

రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో కొనసాగుతున్న ఫుడ్ పాయిజన్ గురుకులాల్లో కొనసాగుతున్న విద్యార్థుల మరణాలు ఘటనలు జరిగినప్పుడే పత్రికల్లో మీడియా ముందే స్పందిస్తున్న రేవంత్ సర్కార్ రాష్ట్రంలోని పలు గురుకులాల్లో విద్యార్థులు విష జ్వరాల బారిన పడి మరణిస్తుంటే మరోవైపు రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఫుడ్ పాయిజన్ వికటించి విద్యార్థులు అస్వస్థతకు గురై మరణిస్తున్నప్పటికీ రేవంత్ సర్కార్ సీరియస్ గా తీసుకోవడం లేదని అఖిలభారత యువజన సమైక్య ఏవైఎఫ్ రాష్ట్ర నేత భామండ్లపల్లి యుగంధర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు రాష్ట్రంలో సంక్షేమ హాస్టళ్లు సంక్షోభం లోకి పూర్తిగా నెట్టి వేయబడ్డాయన్నారు నేడు ఉన్న విద్యార్థులు రేపు ఉంటారో ఉండరో అన్న భయంతో విద్యార్థుల తల్లిదండ్రులు బిక్కుబిక్కుమంటున్నారని అన్నారు అదేవిధంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఫుడ్ పాయిజన్ వికటించి అనేక మంది విద్యార్థులు తనువు చాలిస్తున్న రేవంత్ రెడ్డి సర్కార్ నిమ్మకు నీరు ఎత్తినట్లు ఉంటున్నారని అన్నారు ఒకవైపు గురుకులాల్లో మరోవైపు ప్రభుత్వ పాఠశాలల్లో జరుగుతున్న మరణాలపై సమీక్ష సమావేశ ఏర్పాటు చేసి దానికి గల కారణాలను రేవంత్ సర్కార్ సంబంధిత శాఖ అధికారులతో క్షేత్రస్థాయిలో సమావేశ ఏర్పాటు చేయాలన్నారు లేనియెడల రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్నటువంటి మరణాలపై పూర్తిస్థాయిలో విచారణ జరిపించాలన్నారు లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా అఖిల భారత యువజన సమైక్య ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇల్లు ముట్టడిస్తామని బామండ్లపల్లి యుగంధర్ హెచ్చరించారు



# విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమడొద్దు

**భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్**

**ప్రజా భూమి ప్రతినిధి, తంగళ్ళపల్లి:**

ప్రజా భూమి ప్రతినిధి తంగళ్ళపల్లి మండల కేంద్రం లో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగాభారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ మాట్లాడుతూ వంద మంది విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ జరిగి, పది రోజులు కూడా గడవలేదు. మళ్ళీ మాగనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫుడ్ పాయిజన్ జరిగింది అని30 మంది విద్యార్థులు వాంతులు, కడుపు నొప్పితో మహబూబ్ నగర్ జిల్లా దవాఖానలో చేరిన దుస్థితి వచ్చింది అని రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల్లో వరుస ఫుడ్ పాయిజన్ కేసులు నమోదవుతున్నా, ప్రాణాలు కోల్పోతున్నా ప్రభుత్వం మొద్దు నిద్ర వీడటం లేదు. తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నా కనీస చర్యలకు ఉపక్రమించడం లేదు అని . విద్యార్థులకు కల్తీ ఆహారం పెడితే జైలుకు పంపిస్తామన్న సీఎం రేవంత్ రెడ్డి మాటలు నీటి మూటలే అయ్యాయి.




మాటలే తప్ప చేతలు లేని నిర్లక్ష్య తీరు వల్ల ఇంకెంత మంది విద్యార్థులు ఆస్పత్రి పాలు కావాలి, ఇంకెందరు ప్రాణాలు కోల్పోవాలి? అని ఈ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి 40 కి పైగా విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారు అని 600 కి పైగా విద్యార్థులు విశ ఆహారం తిని ఫుడ్ పాయిజన్ అయి పాఠశాలలో చదువుకోవాల్సిన విద్యార్థులు హాస్పిటల్ బెడ్ మీద చావు బ్రతుకుల మధ్య కొట్టు మిట్టడుతున్నారు అని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన ఘనత ఇది అని . రాష్టం లో ఇలాంటి ఘటనలు జరుగుతా ఉంటే విజయోత్సవాలు చేసుకోవడం దురదృష్టం అని. మీ నిర్లక్ష్య వైఖరికి ఇంకెంత మంది విద్యార్థులు బలి కావాలని. రాష్ట్ర ముఖ్యమంత్రి దగ్గరే విద్యాశాఖ గురుకులశాఖ పెట్టుకొని ఇన్ని సంఘటనలు జరిగిన నోరు మెద పాకపోవడం చాలా సిగ్గుచేటు అని. ఇంకెంత మంది విద్యార్థుల ప్రాణాలు బలి తీసుకుంటారని ఆయన అన్నారు. వెంటనే ముఖ్యమంత్రి ఇలాంటి సంఘటనలకు కారణం అయిన వారిని ఉద్యోగాల నుండి తీసివేయాలని సరైన శిక్ష వేయాలని ఫుడ్ పాయిజన్ జరిగిన విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలి అని .మళ్లీ ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా అధికారులతో సమీక్ష జరిపించి గురుకులాలు ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన ఆహారం అందించాలని వారి ఉన్నత చదువులకు కృషి చేయాలని ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. లేనిపక్షంలో విద్యార్థులతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఈ ప్రభుత్వాన్ని హెచ్చరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్,మట్టె శ్రీనివాస్, నాయకులు నవీన్,కోడం వెంకటేష్, ముద్దం అనిల్ గౌడ్, కోడి రోహిత్ సాయి, సామల,సంపత్,నిఖిల్,వినయ్,శ్రీకాంత్,తదితరులు పాల్గొన్నారు.



# దీక్షా దివస్ ను విజయవంతం చేయండి

**బిఆర్ఎస్ పార్టీ ఇల్లంతకుంట మండల అధ్యక్షులు. పల్లె నర్సింహరెడ్డి**

**ప్రజా భూమి ప్రతినిధి ఇల్లంతకుంట:**


మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పల్లె నర్సింహరెడ్డి మాట్లాడుతూ రేపు ఉదయం 10:00గంటలకు అల్లునూర్ చౌరస్తలో గౌరవ మానకొండూర్ నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు డాక్టర్ రసమయి బాలకిషన్ ఆద్వర్యంలో దీక్షా దీవస్ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మాజీ మంత్రి సిరిసిల్లా శాసన సభ్యులు కేటీఆర్ హజరౌతున్నారు.కావున అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయగలరని పిలుపినిచ్చారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆనాడు వలస పాలకుల వివక్షపై స్వరాష్ట్రం కోసం తెలంగాణ పోరాటం చేశామని, ఇప్పుడు మరో పోరాటం చేసేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో అసమర్థ పాలన చేస్తుందని విమర్శించారు. కేసీఆర్ నామ స్మరణ లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఏ మీటింగ్ జరుగడం లేదని, రేవంత్రెడ్డి ప్రతి సభలో కేసీఆర్ స్మరణనే చేయడం తప్ప ఆయన ఏమి చేస్తాడో చెప్పడం లేదని విమర్శించారు. దీక్షా దివస్ను జయప్రదం చేయడానికి ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడాలని అన్నారు. కేసీఆర్ దీక్ష చేయకపోతే తెలంగాణ వచ్చేదా అని ఒకసారి ఆలోచించాలని కోరారు. బీఆర్ఎస్, కేసీఆర్ను కనుమరుగు చేయడం ఎవరి తరం కాదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి పడకేసిందని, హామీలు నీటి మూటలయ్యాయని, వాటిపై ఎండగడతామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు ఒగ్గు నర్సయ్య యాదవ్,కట్ట వెంకట్ రెడ్డి,ఉడుతల వెంకటేశం,నాయకులు కె.వి.ఎన్ రెడ్డి,మీసరగండ్ల అనిల్ కుమార్,ఎంద్ర చందన్ పాల్గొన్నారు..



# భక్తి భావం చాటుకున్న సిరిసిల్ల నేతన్న.. దేవదేవుళ్లకు చీర శాలువా సమర్పణ

**ప్రజా భూమి ప్రతినిధివేములవాడ:**

సిరిసిల్ల జిల్లా అనగానే కార్మిక ధార్మిక క్షేత్రం గుర్తుకువస్తుంది. వీటిని ప్రతిబింబించేలా సిరిసిల్ల నేతన్న యెల్ది హరిప్రసాద్ వెండి చీరను మగ్గంపై నేశారు. ఇందులో 2వందల యాభై గ్రాముల వెండి పట్టు దారాన్ని ఉపయోగించి 20 రోజులపాటు శ్రమించి ఈ చీర తయారుచేసినట్లు చెప్పారు. వేములవాడ కమాన్, కోడె మొక్కు సిరిసిల్ల చేనేత పని చరిత్రను చీర, శాలువాలపై నేసి వేములవాడ రాజన్న స్వామి వారికి గురువారం సమర్పించారు.



# వనభోజనాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

**ప్రజా భూమి ప్రతినిధి వేములవాడ :**

వేములవాడ పట్టణ ఆర్యవైశ్య సంఘం వారి కార్తీక మాస వన భోజనాల కార్యక్రమాన్ని గురువారం అగ్రహారం జోడంజనేయస్వామి దేవస్థాన ఆవరణలో నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం ఆంజనేయ స్వామి వారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బుస్సా దశరథం, పట్టణాధ్యక్షులు సిద్దంశెట్టి వేణు, ఆర్యవైశ్య సంఘం సభ్యులు ఉన్నారు.

# నేషనల్ నెట్ బాల్ పోటీ లకు ఎన్నికైన చొప్పదండి సోషల్ వెల్ఫేర్ విద్యార్థులు

**ప్రజా భూమి ప్రతినిధి చొప్పదండి:**

చొప్పదండి పట్టణ కేంద్రంలో ఉన్నటువంటి ప్రభుత్వ సోషల్ వెల్ఫేర్ లో ఉన్నటువంటి విద్యార్థులు జాతీయ నెట్ బాల్ పోటీలకు ఎంపికవడం అయినందున విద్యార్థులను చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సత్కారించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ సోషల్ వెల్ఫేర్ లో చదువుతున్నటువంటి మిగతా విద్యార్థులు కూడా రాష్టస్తాయి, జాతీయ స్థాయి క్రీడాలలో రానించే విధంగా ప్రభుత్వ సహాయ సహకారాలు ఎల్లవేళలా వుంటాయి. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం లో క్రీడలకి పెద్ద పీట వేస్తామన్నారు. విద్యార్థులు చదువులలో రాణించడమే కాకుండా క్రీడా రంగంలో కూడా రాణించాలని అన్నారు. ఇట్టి కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షురాలు గుంటి స్వరూప శ్యాంకుమార్, సోషల్ వెల్ఫేర్ హాస్టల్ వార్డెన్ సత్యనారాయణ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# మహాత్మా జ్యోతిబా పూలే ఆశయాలను కొనసాగిద్దాం



**ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి**

**ప్రజాభూమి ప్రతినిధి, నిజామాబాద్:**

సామాజిక అసమానతల మీద అలుపెరుగని పోరాటం చేసి, అణగారిన వర్గాల విద్యాభివృద్ధి కోసం కృషిచేసిన గొప్ప సంఘ సంస్కర్త, మహాత్మా జ్యోతిబా పూలే అని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి అన్నారు. గురువారం నిజామాబాద్ పట్టణం లో ఆయన వర్ధంతి సందర్భంగా పూలే విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ మహిళల విద్యకు జ్యోతిరావుపూలే ఎనలేని కృషి చేశారని అన్నారు. మహాత్మా జ్యోతిరావుపూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని నరేందర్ రెడ్డి పిలుపునిచ్చారు.



## వేములవాడకు చేరుకున్న తెలంగాణ ఉద్యమ కళాకారుల పాదయాత్ర

**ప్రజా భూమి ప్రతినిధివేములవాడ:**

తెలంగాణ ఉద్యమ కళాకారుల ఫోరం ఆధ్వర్యంలో చేపట్టిన మహాపాదయాత్ర కరీంనగర్ అమర వీరుల స్థూపం నుంచి గురువారం వేములవాడకు చేరుకుంది. ఈ సందర్భంగా వేములవాడ విలీన గ్రామమైన నాంపల్లిలో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర సాధనకు కృషిచేసిన ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తించి వెంటనే డిమాండ్లను నెరవేర్చాలని కోరారు. గత ప్రభుత్వం కళాకారులను విస్మరించిందని అన్నారు.

# ప్రజాపాలనలో ఫుడ్ పాయిజన్ తో శవాలుగా మారుతున్న విద్యార్థులు

- రోజుకు రోజుకు విద్య వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- ఫుడ్ పాయిజన్ ద్వారా అస్వస్థకు గురైన విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలి
- ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్




**ప్రజా భూమి ప్రతినిధివేములవాడ :**

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ వేములవాడ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా వరుస ఫుడ్ పాయిజన్ ఘటనలకు నిరసనగా స్థానిక తెలంగాణ చౌక్ లో విద్యార్థులతో కలిసి నిరసన తెలియజేయడం జరిగింది ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ మాట్లాడుతూ రాష్ట్రంలో రోజురోజుకు ప్రభుత్వ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ కేసులు వెలుగు చూస్తున్న ప్రభుత్వం కనీసం స్పందించడం లేదని అన్నారు, రోజురోజుకు విద్యా వ్యవస్థను రేవంత్ రెడ్డి ప్రభుత్వం భ్రష్టు పట్టిస్తుందని, అందులో భాగంగానే రోజుకో జిల్లాలో ఫుడ్ పాయిజన్ , విద్యార్థులు అస్వస్థకు గురవుతున్నారని అన్నారు విద్యార్థులకు నాణ్యమైన భోజన అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని , ఫుడ్ పాయిజన్ తో విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు రాష్ట్రంలో రోజురోజుకు ప్రభుత్వ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ కేసులు వెలుగు చూస్తున్న, ప్రభుత్వం కనీసం స్పందించడం లేదని, కుమురం భీం జిల్లా వాంఖిడి ఘటనలో విద్యార్థిని చనిపోయిన కూడా, ఇలాంటి ఘటనలపై ప్రభుత్వం సరైన చర్యలు తీసుకోవడం లేదని, తక్షణమే రాష్ట్రంలో విద్య వ్యవస్థ పై ముఖ్యమంత్రి రివ్యూ చేసి ఈ తరహా ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గతంలో రాజన్న సిరిసిల్ల జిల్లాలో సైతం ప్రభుత్వ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ జరిగి విద్యార్థులు అస్వస్థకు గురైన సంఘటనలు కూడా ఉన్నాయని భవిష్యత్తులో మళ్లీ అలాంటి సంఘటనలు పునరావృతం కాకముందే జిల్లా కలెక్టర్ విద్యాశాఖ అధికారులు స్పందించి ప్రతి ప్రభుత్వ పాఠశాల హాస్టల్ గురుకులాలు సందర్శించి నాణ్యమైన భోజనం విద్యార్థులకు అందించాలని కోరారు రాష్ట్రంలో నాసిరకం బియ్యం నిత్యవసర సరుకులు అందించకుండా అధికారులు తనిఖీలు చేపట్టాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని డిమాండ్ చేశారు.... లేనిపక్షంలో సమరశీల పోరాటాలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ వేములవాడ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు సామల్ల సాయి భరత్, కదరి శివ నాయకులు ప్రభాస్, శివ సాయి, విజేంద్ర, పవన్, సాయి కుమార్, లక్ష్మణ్, ప్రవీణ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## అయ్యప్ప స్వాములకు అన్నదానం చేసిన ముస్లింలు దారుల్ ఖైర్ సొసైటీ సభ్యులు

**ప్రజా భూమి ప్రతినిధి చొప్పదండి :**

చొప్పదండి లోని మణికంఠ వెంకటేశ్వర ఆలయంలో అయ్యప్ప దీక్ష చేపట్టిన స్వాములకు ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా దారుల్ ఖైర్ వెల్ఫేర్ సొసైటీ వారి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించటం జరిగింది. దారుల్ ఖైర్ సొసైటీ సభ్యులు మత సామరస్యాన్ని చాటుకున్నారు. మతాలు వేరైనా మనుషులంతా ఒక్కటే అనే భావనతో అన్నదానం చేసినట్లు తెలిపారు. సొసైటీ సభ్యులు దగ్గరుండి స్వాములకు భోజనాన్ని వడ్డించారు. ఇట్టి కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు Dr అబ్దుల్ ఖుద్దుస్, ముస్లిం సంఘం మండల మరియు పట్టణ అధ్యక్షుడు, మాజీ కో ఆప్షన్ మెంబర్ జహీర్, జామా మస్జిద్ అధ్యక్షుడు అబిద్ అలి, సయ్యద్ ఇర్ఫాన్ ఉల్ హాక్, మొహమ్మద్ రషీద్ అలీ హాసన్, షకీల్, జావీద్ ఖాన్, గౌసోద్దీన్, ఖాజా అలీ ఆలయ కమిటీ అధ్యక్షుడు బోడిగే వెంకటేష్ గౌడ్, ఉపాధ్యక్షుడు మునిగాల సుధాకర్ గౌడ్, బోడిగే వెంకన్న గౌడ్, ధర్మరాజ్, ఆలయ కమిటీ సభ్యులు కొత్తూరి శంకర్, పిట్టల మల్లేశం, చందు, కిట్టు గౌడ్, వడ్లకొండ శ్రీనివాస్ సభ్యులు, అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.



## 100 ఏళ్ళుగా దేశ ప్రజల కోసం నిలబడ్డ పార్టీ సీపీఐ

**ప్రజా భూమి ప్రతినిధి , బెజ్జంకి:**

భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని బెజ్జంకి మండలంలోని దాచారం గ్రామంలో సీపీఐ మండల కార్యదర్శి బోనగిరి రూపేష్ జిల్లా కౌన్సిల్ సభ్యులు పోతిరెడ్డి వెంకట్ రెడ్డి,ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు సంగెం మధు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాలు పూర్తి చేసుకుని డిసెంబర్ 26 శతాబ్ది ఉత్సవాలకు సన్నద్ధమవుతున్న నేపథ్యంలో శ్రామిక ప్రజల దళిత,బహుజనుల,బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం, సమ సమాజ వ్యవస్థ ఏర్పడాలని,సమాజంలో కుల వివక్షత, ఆర్థిక, సాంఘిక, అసమానతలు తొలగిపోవాలని నిర్విరామ పోరాటాలు చేస్తుందన్నారు. భారతదేశంలో గత వంద సంవత్సరాలుగా పేద ప్రజలకు కార్మికులకు అండగా సీపీఐ నిలబడి పోరాటం చేసిందన్నారు.వందేళ్లలో ఎన్నో చారిత్రాత్మక పోరాటాలు ప్రజల పక్షాన నిలిచిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబించినప్పుడల్లా సీపీఐ ప్రజల పక్షాన నిలబడి పాలకుల మెడలు వచ్చిందన్నారు. ఈరోజు పేద ప్రజలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయంటే అది సీపీఐ పోరాటం అన్నారు.దేశంలో కోట్లాది మందికి భూ పోరాట నిర్వహించి భూములు పంచిన చరిత్ర సీపీఐదే అని పేర్కొన్నారు.కార్మిక చట్టాలు ఈరోజు కూడా కొనసాగుతున్నాయి అంటే దాని కారణం ఎర్రజెండా సీపీఐ పోరాట ఫలితమేనని తెలిపారు. తెలంగాణ సాయుధ పోరాటంలో నిజాం నవాబులను తరిమికొట్టి హైదరాబాద్ రాష్ట్రాన్ని దేశంలో విలీనం చేసిన ఘన చరిత్ర సీపీఐ పార్టీ దని ఆయన గుర్తుచేశారు.తెలంగాణ ప్రాంతంలో సీపీఐ ప్రజల కోసం నిలబడి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నిర్వహించి వేలాది మందిని బలి ఇచ్చి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసి ప్రజలను విముక్తి చేసిందన్నారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సీపీఐ సత్తా చాటాలని కోరారు.

## పులి నోట్లో తలపెట్టి తెలంగాణను సాధించాడు

- దీక్ష దివాసును విజయవంతం చేయండి
- పోలీస్ కేసులకు భయపడం..
- మేము అన్నింటికీ సిద్ధం
- సింగిల్ విండో అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి



**ప్రజా భూమి ప్రతినిధి ఎల్లారెడ్డీపేట:**

మండలం లో పులి నోట్లో తలపెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ఘనత కెసిఆర్ కు దక్కిందని సింగిల్ విండో అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి కొనియాడారు. ఎల్లారెడ్డిపేట మాజీ జెడ్పిటిసి ఆఫీసులో గురువారం బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వరుస కృష్ణహరి ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ సమైక్య రాష్ట్రంలో తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని ఎదిరించి టిఆర్ఎస్ పార్టీని స్థాపించి తెలంగాణ వచ్చుడో నేను సచ్చుడో అనే నినాదంతో ముందుకు వెళ్లి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ఘనత కెసిఆర్ కు దక్కిందని గుర్తు చేశారు. వారి చొరువ, వారి కృషి, వారి తెగువతో తెలంగాణ రాష్ట్రం సహకారమయిందని గ్రామాల నుండి ,జిల్లాల నలుమూలల నుండి ఉద్యమాన్ని ఉధ్రుతపరిచి బావితరాలను గుర్తించే విధంగా అనేక పోరాటాలు చేసి నవంబర్ 29న చేపట్టిన దీక్ష యావత్ భారతదేశాన్ని కదిలించిన అంశమని పేర్కొన్నారు. గడిచిన 23 సంవత్సరాలలో అనేక ఆటుపోట్లను ఎదుర్కొని తెలంగాణ నాలుకోట్ల మనోభావాల ఆకాంక్షను దీక్ష ద్వారా తీర్చడం జరిగిందని అన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు నిన్నటి రోజు ప్రెస్ మీట్ లో కేటీఆర్ మీద విమర్శలు చేయడం తగదన్నారు. ఒక పార్టీకి కొమ్ముకాయకుండా అన్ని వర్గాలకు న్యాయం చేసే విధంగా చూడాలని కేటీఆర్ అన్నందుకు విద్వేషపూరితంగా మాట్లాడడం సబబు కాదన్నారు. పోలీస్ కేసులకు భయపడేది లేదని మేము దేనికైనా సిద్ధం అని స్పష్టం చేశారు.రేపు సిరిసిల్ల జిల్లాలో దీక్ష దివాస్ ను విజయవంతం చేయాలని, కార్యకర్తలు ,నాయకులు, ప్రజలు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో లీడర్లు గుల్లపల్లి నరసింహారెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ నేవూరి వెంకట నరసింహారెడ్డి, మండల మహిళా నాయకురాలు అప్సర్ ఉన్నిసా అజ్జు, పట్టణ అధ్యక్షులు ఎడ్ల సందీప్, సోషల్ మీడియా కన్వీనర్ గంద్రమేని సుధాకర్ రావు, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బంధారపు బాల్ రెడ్డి, యూత్ అధ్యక్షులు ఎడ్ల లక్ష్మణ్, మండల కో ఆప్షన్ సభ్యులు జబ్బర్, జూబెర్, దేవరాజు, నాగరాజు, సిత్యా నాయక్, నర్సాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రధాన మంత్రి ఫొటోను కూడా పెట్టాలి

**ప్రజా భూమి ప్రతినిధి తిమ్మాపూర్ :**



రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఫొటోను ఎలాగైతే పెట్టారో అలాగే భారత ప్రధాని నరేంద్ర మోదీ ఫొటోను కూడా అన్నీ ప్రభుత్వ కార్యాలయాల్లో పెట్టేలా ఆదేశాలు జారీ చేయాలని కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల బీజేపీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి డిమాండ్ చేసారు.ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటాలను తహసీల్దార్ కార్యాలయం లో తహసీల్దార్ విజయ్ కుమార్, మండల పరిషత్ కార్యాలయం లో పర్యవేక్షకులు శ్రీనివాస్ లకు గురువారం అందించారు. ముఖ్య మంత్రి ఫొటో లను పెట్టినట్లుగానే ప్రధాని ఫొటోలను పెట్టాలని పేర్కొన్నారు.చట్టాలను గౌవించడం తో పాటుగా రాష్ట్ర, దేశ ముఖ్యమైన నాయకులను గౌరవించుకోవడం ప్రజల యొక్క భాధ్యతగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర,మండల ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కల తిరుపతి రెడ్డి,ఉపాధ్యక్షులు పబ్బ తిరుపతి,బీజేవైఎం అధ్యక్షులు గడ్డం అరుణ్,కానుగంటి మధుకర్ రెడ్డి,సుద్దాల సతీష్,పున్నం అంజయ్య, బండి అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## మాలల సింహ గర్జనకు తరలి రండి



**ప్రజా భూమి ప్రతినిధి , బెజ్జంకి:**

డిసెంబర్ 1న హైదరాబాద్ లో నిర్వహించే మాలల సింహగర్జన సమావేశాన్ని విజయవంతం చేయాలని మాల మహానాడు నాయకులు పిలుపునిచ్చారు.కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఇంచార్జి ఆదేశాల మేరకు గురువారం మండలంలోని గాగిల్లాపూర్ గ్రామంలో మాలల సింహగర్జన వాల్ పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడారు.మాల మహానాడు ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి హలో మాల చలో హైదరాబాద్ మాలల సింహ గర్జన డిసెంబర్ 1న పరేడ్ గ్రౌండ్ సికింద్రాబాద్ లో మధ్యాహ్నం 12 గంటలకు నిర్వహించడం జరుగుతుందని,ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో మాలలు హాజరై విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సొల్లు బాలయ్య,మాచం శ్రీనివాస్,ఎర్రల రవి,ఎర్రల రాజు,బోలుమల్ల సహదేవ్,దసనం శంకర్,మేడి శ్రీనివాస్,న్యాలం శ్రీనివాస్,మేడి తిరుపతి,కుట్ల తిరుపతి, పలువురు మాల సంఘం నాయకులు పాల్గొన్నారు.

## బలహీన వర్గాల హక్కుల పోరాట యోధుడు పూలే

**ప్రజా భూమి ప్రతినిధి తిమ్మాపూర్ :**

సమాజంలోని రుగ్మతల వల్ల అన్నిరకాలుగా అణచివేత గురైన బడుగు, బలహీనవర్గాల హక్కుల కోసం పోరాడిన యోధుడు జ్యోతీరావు పూలే అని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కొనియాడారు. పూలే వర్ధంతి సందర్భంగా ఆ మహనీయునికి నివాళులర్పిస్తూ గురువారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. కుల వివక్షకు వ్యతిరేకంగా పేద, అణగారిన, అంటరాని ప్రజల హక్కుల కోసం జ్యోతీరావు పూలే తెగించి పోరాడారని ఎమ్మెల్యే పేర్కొన్నారు.అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు చేసిన కృషి ఎంతో ఉదాత్తమైనదని ఆయన పేర్కొన్నారు. సామాజిక సంస్కరణ ఉద్యమంలో పూలే ఒక ముఖ్యమైన భూమిక పోషించారని ఎమ్మెల్యే గుర్తు చేశారు. దురాచారాలను రూపుమాపటానికి అహర్నిశలు కృషి చేశారని, ఎవరు ఎన్ని రకాలుగా వేధించినా లెక్క చేయక పీడిత ప్రజల కోసం సత్యశోధక్ సమాజ్ ను స్థాపించారని, అంతేకాకుండా ప్రజలను జాగృతపర్చేందుకు దీన బంధు పత్రికను వెలువరించారని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి గుర్తు చేశారు. సామాజిక రుగ్మతలను పోరుకు చదువే మార్గమని భావించిన జ్యోతీరావు పూలే విద్యావ్యాప్తికి, ముఖ్యంగా బహుజనలకు విద్యనందించి వారి జీవితాల్లో వెలుగులు నింపారని ఆయన కొనియాడారు. ఆ మహనీయుని ఆశయాలను ముందుకు తీసుకు వెళ్లాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే కవ్వంపల్లి పేర్కొన్నారు.



## దిలావర్ పూర్ రైతుల స్ఫూర్తితో పోరాటం..

**ప్రజాభూమి ప్రతినిధి, బెజ్జంకి:**

పంటలపై,భూమి,భూగర్భ జలాలపై ప్రభావం చూపి మానవ మనుగడను ప్రశ్నార్ధకంగా మార్చే తిమ్మాయిపల్లి,నర్సింహులపల్లి ఇథనాల్ పరిశ్రమ నిర్మాణాన్ని ఆదిలాబాద్ జిల్లా రైతుల పోరాట స్ఫూర్తితో రద్దు చేయాలని ప్రభుత్వాన్ని స్వేరోస్ నెట్ వర్క్ రాష్ట్ర కార్యవర్గ వర్గ సభ్యుడు బొర్ర సురేశ్ కుమార్ రైతాంగానికి గురువారం పిలుపునిచ్చారు.శనిగరం ప్రాజెక్టు సాగు నీరుతో సాగుతున్న మండలంలోని పోతారం,నర్సింహుపల్లి,ముత్తన్నపేట,దాచారం,బెజ్జంకి క్రాసింగ్,గుగ్గిల్ల గ్రామాల్లోని భూములు సారవంతం కొల్పోయి పంటలు,భూగర్భ జలాలు,పర్యావరణం మీద ప్రభావం చూపి విషం చిమ్మడానికి తిమ్మాయిపల్లి,నర్సింహుపల్లి గ్రామాల్లోని ఇథనాల్ పరిశ్రమలు సిద్దమవుతున్నాయని,ఇప్పటికైనా అయా గ్రామాల రైతాంగం పోరాట పటిమను ప్రదర్శించి పరిశ్రమ నిర్మాణాలను ప్రభుత్వం రద్దు చేసేవరకు ఉద్యమించాలని సురేశ్ కుమార్ విజ్ఞప్తి చేశారు.ప్రజల జీవనానికి ముప్పుగా మారనున్న ఇథనాల్ పరిశ్రమ నిర్మాణాలను రద్దు చేసేంత వరకు స్వేరోస్ నెట్ వర్క్ అధ్వర్యంలో పోరాటానికి ప్రణాళిక రూపొందిస్తున్నామని మండలంలోని అయా రాజకీయ,ప్రజాసంఘాల నాయకులు,రైతాంగం కలిసి రావాలని సురేశ్ కుమార్ కోరారు.

## ఐ ఏ ఎల్ రాష్ట్ర ద్వితీయ మహా సభలను జయప్రదం చేయండి

**ఐ.ఏ.ఎల్ జిల్లా నాయకులు బోనగిరి మహేందర్**

**ప్రజా భూమి ప్రతినిధి కరీంనగర్:**

భారత న్యాయవాదుల సంఘం ఐ ఏ ల్ రాష్ట్ర ద్వితీయ మహాసభలను జయప్రదం చేయాలని బోనగిరి మహేందర్ ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ సందర్భంగా బోనగిరి మహేందర్ మాట్లాడుతూ నేడు దేశంలో రాష్ట్రంలో న్యాయవాదులపై దాడులు హత్యలు పెరిగిపోతున్నాయని, న్యాయవాదులకు తగిన రక్షణ చట్టాలు లేవు అని , కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే న్యాయవాదుల రక్షణ కోసం రక్షణ చట్టాలను చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా సంక్షేమం కోసం, ప్రజలకు చట్టాల హక్కుల అమలుకై నిరంతరం కృషి చేస్తూ దేశ సామాజిక పురోగతికి దోహదపడుతున్న న్యాయవాదుల జీవితాలకు గ్యారెంటీ లేదు. నిధుల కేటాయింపులు లేవు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే న్యాయవాదుల అన్ని సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని, కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన న్యాయవాదుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, జూనియర్ న్యాయవాదులకు ప్రతి నెల 5000 రూపాయలు స్టైఫండ్ ఇవ్వాలని, హెల్త్ కార్డులను 10 లక్షలకు పెంచాలని, హౌసింగ్ స్కీం, వృద్ధాప్యంలో ప్రవేశించిన సీనియర్ న్యాయవాదులకు సమగ్ర ఆరోగ్య పథకం, సంక్షేమ నిధి పెంపు వంటి చర్యలు ప్రభుత్వం తీసుకోవాలి. గ్రాడ్యుయేట్స్, టీచర్స్ కు,ఉన్న మాదిరిగా శాసనమండలిలో న్యాయవాదులకు ప్రత్యేక నియోజకవర్గాలు ఏర్పాటు చేయాలి. ఎస్సీ.ఎస్టీ.బీసీ ఈబీసీ. వర్గాలకు చెందిన జూనియర్ న్యాయవాదులందరికీ లైబ్రరీ, కంప్యూటర్ కోసం ఆర్థిక సహకారం అందించాలి. జూనియర్ మహిళా న్యాయవాదులకు ఆర్థిక సహకారం, ప్రోత్సాహం అందించాలి. కోర్టు ప్రాంగణాల్లో, లైబ్రరీలలో న్యాయవాదులకు కావలసిన వసతి రూములు, క్లైంట్ లకు కనీస వసతులు కల్పించబడాలి.ముఖ్యంగా న్యాయవాదుల సంక్షేమం, రక్షణ, అన్ని రకాల ప్రోత్సాహం, సహకారం అందించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉన్నది.ఈ నేపథ్యంలోనే ఇండియన్ అసోషియేషన్ ఆఫ్ లాయర్స్ (ఐ ఏ ఎల్),రాష్ట్ర ద్వితీయ మహాసభలు ఈ నెల 30, డిసెంబర్ 1 న హనుమకొండలోని హరిత కాకతీయ హోటల్లో నిర్వహించబడుతున్నది. ఇందులో భాగంగా సెమినార్ ప్రతినిధుల సభ ఉంటుంది. ఈ మహాసభలో న్యాయవాదులకు సంబంధించిన అంశాలు, డిమాండ్లు సమస్యలపై చర్చించి నిర్ణయాలు తీసుకొని వాటిపై ఆ సమస్యల సాధన కోసం భవిష్యత్ కార్యచరణ రూపొందించుకోవడం జరుగుతుంది.ఇంతటి ప్రాధాన్యత కలిగిన ఈ మహాసభలకు న్యాయవాదులు పెద్ద సంఖ్యలో న్యాయవాదులు హాజరై జయప్రదం చేయాలని మహేందర్ కోరారు.



## అసభ్య పదజాలం తో విమర్శించే సంస్కృతి బీజేపీ కి లేదు

**ప్రజా భూమి ప్రతినిధి తిమ్మాపూర్ :**



తిమ్మాపూర్ మండల కేంద్రంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో మండలద్యక్షుడు సుగూర్తి జగదీశ్వర చారి మాట్లాడుతూ రాజకీయ విమర్శల విషయంలో అసభ్యపదజాలంతో విమర్శించే సంస్కృతి బీజేపీ కి గానీ పార్టీ కార్యకర్తలకు గానీ ఉండదని బీజేపీ మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి గురువారం నాటి పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.కాంగ్రెస్ అగ్ర నాయకులైనటువంటి, ఇందిరా గాంధీ,సోనియా గాంధీ, రాహుల్ గాంధీలను సోషల్ మీడియా వేదికగా అసభ్యపదజాలంతో దూషించిన క్రమంలో తిమ్మాపూర్ గ్రామానికి చెందిన కేతిరెడ్డి అంజిరెడ్డి పై పోలీస్ స్టేషన్ లో కేసు నమోదైన విషయంలో వ్యక్తిగత అభిప్రాయం తో వీడియో ను పోస్టింగ్ చేసిన అంజిరెడ్డి కి బీజేపీ తో సంబంధం లేదనే విషయాన్ని కాంగ్రెస్ పార్టీ గమనించాలని కోరారు.విమర్శలనేటివి సభ్య సమాజం గౌరవించేలా ఉండాలే గానీ వ్యక్తిగత అభిప్రాయలతో ముడిపడి దూషించే విధంగా ఉండొద్దని ప్రకటనలో పేర్కొన్నారు.



## మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డికి సన్మానం

**ప్రజాభూమి ప్రతినిధి,చిగురుమామిడి:**

హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన కంది తిరుపతి రెడ్డిని,డైరెక్టర్లు భారతి దేవి,మహమ్మద్ కుతుబుద్దీన్ లను మాజీ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు దొబ్బల బిక్షపతి శాలువాలు కప్పి గురువారం సుందరగిరిలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా బిక్షపతి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం,మంత్రి పొన్నం ప్రభాకర్ గెలుపు కోసం అహర్నిశలు కృషి చేసిన తిరుపతిరెడ్డిని పార్టీ అధిష్టానం గుర్తించి మార్కెట్ కమిటీ చైర్మన్ గా బాధ్యతలు అప్పగించడం సంతోషకరమన్నారు.కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని మరోసారి రుజువైందని బిక్షపతి పేర్కొన్నారు. హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని చిగురుమామిడి మండలానికి ఇవ్వడం హర్షనీయమని, రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు ఎస్సీ సెల్ మండలం మాజీ అధ్యక్షులు దొబ్బల బిక్షపతి ధన్యవాదాలు తెలియజేశారు.

## దీక్షా దివాస్ కార్యక్రమ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే గంగుల

**ప్రజా భూమి ప్రతినిధి తిమ్మాపూర్ :**

కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని అలుగునూరు లో రేపు జరగబోయే దీక్షా దివస్ కార్యక్రమ పనులను కరీంనగర్ శాసన సభ్యులు గంగుల కమలాకర్, మనకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, సర్దార్ రవీందర్ సింగ్, నగర మేయర్ సునీల్ రావు లతో కలిసి గురువారం పరిశీలించారు అనంతరం కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ దీక్షా దీవస్ ఏర్పాట్లు భారీ ఎత్తున చేశారని ఉదయం 10 గంటలకు ఎల్ ఎం డి అమర వీరుల స్తూపం వద్ద నివాళులు అర్పించి ర్యాలీగా వెళ్లి అలుగునూరు లో ఏర్పాటు చేసిన సభలో పల్గొననున్నారని తెలిపారు ఇది రాజకీయ ప్రోగ్రాం కాదని బీ ఆర్ ఎస్ అధినేత తెలంగాణ కోసం ఏర్పటులకు గుర్తుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు జిల్లా లోని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు రావుల రమేష్,రాష్ట్ర నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, స్తానిక బీ ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# చట్టబద్దంగా పిల్లల దత్తతను ప్రోత్సహించాలి

**కలెక్టర్ పమేలా సత్పతి**
**కరీంనగర్ శిశుగృహ నుండి నలుగురు శిశువుల దత్తత**

**ప్రజాభూమి ప్రధాన ప్రతినిది, కరీంనగర్:**

మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ పరిధిలోని కరీంనగర్ శిశు గృహలో పెరుగుతున్న నలుగురు శిశువులను ఒకేరోజు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి చేతులమీదుగా పిల్లలు లేని దంపతులకు దత్తత ఇచ్చారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో గురువారం జరిగిన ఈ దత్తత కార్యక్రమం ద్వారా ఇద్దరు మగ, ఇద్దరు ఆడ శిశువులను దత్తత ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ పిల్లలు లేని దంపతులు చట్టబద్ధమైన దత్తత తీసుకోవాలని అన్నారు. ఇందుకు జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయం, భగత్ నగర్ కరీంనగర్ లో సంప్రదించాలన్నారు. రక్త సంబంధీకుల నుండి చట్టబద్ధమైన దత్తత తీసుకోవాలనుకునే వారు కూడా ఈ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ఎం.సరస్వతి, డిసిపిఓ పర్వీన్, పి.ఓ తిరుపతి, శిశు గృహ మేనేజర్ తేజస్వి, ఔట్ రీచ్ వర్కర్ రమేష్, సోషల్ వర్కర్



రాజేష్ పాల్గొన్నారు.

**"బాల్య వివాహ ముక్త్ భారత్" పోస్టర్ ఆవిష్కరణ**

"బాల్య వివాహ్ ముక్త్ భారత్" పోస్టర్ ను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డిసెంబర్ 10 తేదీ వరకు కరీంనగర్ జిల్లాలో బాల్యవివాహాల నిర్మూలన ప్రచార కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. బాల్యవివాహాల వల్ల కలిగే అనర్థాల గురించి జిల్లా వ్యాప్తంగా విస్తృత ప్రచారం చేయాలని బాల్య వివాహాల నిర్మూలన అధికారులుగా ఉన్న ఆర్డీవోలు, తహసీల్దార్లు సిడిపిఓలను ఆదేశించారు.

# జ్యోతిరావు పూలే ను స్ఫూర్తిగా తీసుకొని ముందుకెళ్లాలి

**సంఘసంస్కర్త మానవతావాది మహాత్మ జ్యోతిరావు పూలే...**
**పూలే వర్ధంతి సభలో మంత్రి పొన్నం ప్రభాకర్**

**ప్రజాభూమి ప్రతినిధి,చిగురుమామిడి:**

మహాత్మ జ్యోతిరావు పూలేను ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు.గురువారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామంలో మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల వేసి కరీంనగర్,సిద్ధిపేట కలెక్టర్లు పమేలా సత్పతి,మను చౌదరి,సిద్ధిపేట గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి,హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి, సైదాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్,ఇతర ముఖ్య నేతలతో కలిసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ సంఘా సంస్కర్త ,మానవతావాది మహాత్మా జ్యోతిరావు పూలే అని ,సమాజంలో అందరూ చదువుకోవాలనే ఆలోచన ఉన్న వ్యక్తి పులే అని,తల్లిదండ్రులు ఒక పూట తిన కున్న మీ పిల్లలను మంచిగా చదివిపించాలి అనే



మంచి మనసున్న వ్యక్తి అని,అప్పుడే ఆ కుటుంబం అన్ని విధాలుగా మంచిగా ఉంటుందన్నారు.తెలివి ఎవరికి సొంతం కాదని,జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా మనమంతా ఒక ప్రతిజ్ఞ తీసుకోవాలని సూచించారు.చదువు జ్ఞానాన్ని చదువు కుటుంబ ప్రగతిని మన వ్యవస్థకు బాగుంటదని,అందరూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని,సమయానికి తినాలన్నారు.ఇంటి పరిసరాల్లో అవసరానికి ఉపయోగపడే మొక్కలు నాటాలన్నారు.అందరిలో మార్పు రావాలి ఆయన తెచ్చిన సంస్కరణల వల్లే ఆయన విగ్రహాన్ని పెట్టుకున్నమని వారి ఆలోచన విధానం ముందుకు తీసుకు వెళ్లాలని మంత్రి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ముద్దసాని రమేష్,ఎంపీడీవో మధుసూదన్,గ్రామపంచాయతీ కార్యదర్శి పత్తెం మంజుల, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు ,అభిమానులు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గురుకుల విద్యార్థుల ప్రాణాలతో ఆడుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం

**ప్రజా భూమి ప్రతినిధి రాజన్న సిరిసిల్ల జిల్లా:**

కేంద్రములో రాష్ట్రములో గురుకుల హాస్టల్స్ లో మరణించిన విద్యార్థులు నివాళి క్యాండిల్ ర్యాలీ తెలంగాణ తల్లి విగ్రహం దగ్గర ఏబీవీపీ ఆధ్వర్యంలో.గురుకుల విద్యార్థుల ప్రాణాలతో ఆడుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వంరాష్ట్ర ప్రభుత్వం సంవత్సరం గడవక ముందే 51 మంది విద్యార్థుల ప్రాణాలు తీసుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర హాస్టల్స్ కన్వీనర్ మారవేణి రంజిత్ కుమార్.ఇవన్నీ ప్రభుత్వ హత్యలే. గురుకుల హాస్టల్ లల్లో విద్యార్థుల మరణాలపైన వారి సమస్యలపైన హై కోర్టు సిట్టింగ్ జడ్జి తో విచారణ చేయాలి. గత ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో ఏ విధంగా ఆడుతుందో ఈ ప్రభుత్వం కూడా విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటుంది కనీస వసతులు లేక విద్యార్థులు అష్ట కష్టాలు పడుతున్నారు మధ్యాహ్న భోజనం వల్ల ఫుడ్ పాయిజన్ ఐ ఎంతోమంది విద్యార్థులు అస్వస్థకు గురయ్యారు ఒకే సంవత్సరంలో 886 మంది విద్యార్థులు ఫుడ్ పాయిజన్ గురయ్యారు వారు మృత్యుని జయించి బతికారు ఒక సంఘటన




జరిగి మరవకముందే ఇంకో సంఘటన జరుగుతుంది.ఈ రాష్ట్రంలో మద్యానికి మంత్రి ఉన్నాడు కానీ విద్యకు మంత్రి లేడు ఈ ప్రభుత్వం విద్యార్థుల గురుంచి అసలు పట్టించుకోవడం లేదు మధ్యాహ్న భోజనంలో నాణ్యత లేని భోజనం వడ్డిస్తున్నారు ఎక్కడైనా ఏమైనా సంఘటన జరిగితె అధికారులు అస్సలు స్పందించడం లేదు అంటే ప్రాణాలు కోల్పోతేనే వీరు స్పందిస్తారా ఇప్పటికే 51 మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారు అయినా ఈ రాష్ట్ర ప్రభుత్వానికి అసలు కనీస సోయ లేకుండా ఎక్కడ పడ్డా గొంగడి అక్కడే ఉన్నట్లు వారి వ్యవహార శైలి కనిపిస్తుంది సీఎం రేవంత్ రెడ్డి ఇప్పుడైనా స్పందించి హాస్టల్ విద్యార్థుల జీవితాలను బాగు చేయాలని కోరుతున్నాము అని అన్నారు లేని యెడల రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు కొనసాగిస్తాము అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర హాస్టల్స్ కన్వీనర్ మారవేణి రంజిత్ కుమార్ జిల్లా కన్వీనర్ లోపెల్లి రాజు రావు విభాగ్ లా ఫోరమ్ కన్వీనర్ సమానపల్లి ప్రశాంత్ రామకృష్ణ అభిలాష్ కార్తీక్ ఈశ్వర్ ముకేశ్ భార్గవ్ మనోజ్ అభిరామ్ శేషి మోహన్ నవీన్ అక్షయ్ లోకేష్ ఆదిత్య రవి తదితరులు పాల్గొన్నారు

# సీఎంఆర్ఎఫ్ తో భరోసా

**ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**ప్రజాభూమి ప్రతినిధి, గంగాధర:**

ప్రమాదాల వల్ల, అనారోగ్యంతో, బాధపడుతూ ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్స పొందినవారికి ముఖ్యమంత్రి సహాయ నిధి భరోసా కల్పిస్తోందని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. గంగాధర మండలం గట్టుభూత్కూరు గ్రామానికి చెందిన బొల్లబత్తిని లక్ష్మి అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్నారు. అనంతరం ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా రూ. 1.50 లక్షల పరిహారం మంజూరు అయింది. గురువారం కరీంనగర్ లో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం భాధిత కుటుంబానికి చెక్కును అందజేశారు. సీఎంఆర్ఎఫ్



తో తమను ఆదుకున్న ఎమ్మెల్యే సత్యం కు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రోమాల రమేష్, దుబ్బాసి బుచ్చయ్య, బైరిశెట్టి సంపత్, దోర్నాల శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## జి ఎస్ అకాడమీ విద్యార్థులకు బంగారు పతకాలు




**ప్రజా భూమి ప్రతినిధి, కరీంనగర్:**

నవంబర్ 22 24 తేదీలలో హైదరాబాద్‌లోని లల్లాగూడలోని రైల్వే మిక్స్‌డ్ హైస్కూల్‌లో U19 SGF రాష్ట్ర స్థాయి బాక్సింగ్ ఎంపికలలో. జీఎస్ అకాడమీ కరీంనగర్ విద్యార్థికి 2 బంగారు పతకాలు, 4 కాంస్య పతకాలు లభించాయని జీఎస్ అకాడమీ కోచ్ వికాస్ కుమార్ తెలిపారు.రామ్‌చరణ్ మరియు అమ్మన్ హర్షిత్ లకు బంగారు పతకాలు, మందీప్, విరాట్ కోహ్లీ, వైభవ్, శ్రీకాంత్,లకు కాంస్య పథకాలు వచ్చినట్లు తెలిపారు

## దీక్షా దివస్ ను విజయవంతం చేయండి

**వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు స్వాగతం పలికేందుకు పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలి రావాలి**
**నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు గూడూరు సురేష్**



**ప్రజాభూమి ప్రతినిధి, గన్నేరువరం:**

ఉద్యమానికి ఊపిరిగా నిలిచిన దీక్షా దివస్ ను విజయవంతం చేయాలని మానకొండూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు గూడూరు సురేష్ పార్టీ శ్రేణులకు, ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నవంబర్ 29, 2009 రోజున కేసీఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడో అన్న నినాదంతో స్వరాష్ట్ర సాధనే ఏకైక లక్ష్యంతో ఆనాడు ఉద్యమ నాయకుడు కేసీఆర్ కరీంనగర్ గడ్డపై నుంచి ఆమరణ నిరాహార దీక్షకు బయలుదేరారని గూడూరు సురేష్ అన్నారు. ఉద్యమాన్ని అణచివేయాలని ఆనాటి ప్రభుత్వం కేసీఆర్ ను అలుగునూరు చౌరస్తాలో అక్రమంగా అరెస్ట్ చేసి ఖమ్మం జైలుకు తరలించిందని.. మొక్కవోని పట్టుదలతో 9 రోజులపాటు ఆమరణ నిరాహారదీక్ష చేసి కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రకటన చేయించిన ఘనత కేసీఆర్ కె దక్కిందని, ఢిల్లీని గెలిసినా బక్క మనిషి కేసీఆర్ అని, ఆనాటి కేసీఆర్ దీక్ష, పోరాటాలతోనే తెలంగాణా స్వరాష్ట్రం సిద్దించిందని, ఆనాటి దీక్షను గుర్థుగా శుక్రవారం అలుగునూరు చౌరస్తాలో జరిగే దీక్ష దివస్ ను విజయవంతం చేయాలని గూడూరు సురేష్ ఒక ప్రకటనలో కోరారు.

# యువత లక్ష్య సాధనకు కృషిచేయాలి

- నిరుద్యోగ యువతకు స్టడీ మెటీరియల్ పంపిణీ
- గ్రంథాలయంలో నెల రోజులపాటు మధ్యాహ్న భోజనం అందిస్త
- యువతకు స్వచ్ఛందంగా కోచింగ్ సెంటర్ల ఏర్పాటుకు కృషి
- వివిధ శాఖలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీకి కృషి చేస్తా..
- నిజామాబాద్ లో అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి విస్తృత ప్రచారం

**ప్రజాభూమి ప్రతినిధి, నిజామాబాద్ :**



వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతీ యువకులకు స్టడీ మెటీరియల్ తో కూడిన పాఠ్యపుస్తకాలను అందజేసినట్టు పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు గురువారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలో విస్తృతంగా పర్యటించారు.. రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనకు మద్దతు తెలుపాలని కోరారు... ఈ సందర్భంగా పలు పాఠశాలల ఉపాధ్యాయులతో, అధ్యాపకులతో పట్టభద్రులతో సమావేశం నిర్వహించి ఓటు నమోదు ప అవగాహన కల్పించారు... చదువుకున్న ప్రతి ఒక్కరికి ఉద్యోగ భద్రత కల్పించాల్సిన బాధ్యత తనపై ఉందని, నిజామాబాద్ గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువతకు నెలరోజుల పాటు మధ్యాహ్నం భోజనం సదుపాయం కల్పిస్తానని వెల్లడించారు.. పోటీ పరీక్షలకు హాజరయ్యేలా ఉచిత కోచింగ్ సెంటర్లను నెలకొల్పుతానని పేర్కొన్నారు..యువత ఉద్యోగ ఉపాధి కల్పన అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తానన్నారు...తన సొంత ఖర్చులతో ఎమ్మెల్సీ పరిధిలోని ప్రతి జిల్లా కేంద్రంలో కోచింగ్ సెంటర్లను నెలకొల్పుతానని అ అన్నారు... తెలంగాణ రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగుల కు బాసటగా నిలిచేందుకే రానున్న పట్టభద్రులు ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు పేర్కొన్నారు..గతంలో ఎమ్మెల్సీగా గెలిచిన నాయకులు పట్టభద్రుల సమస్యలను విస్మరించి పూర్తిగా రాజకీయాలకే సమయం కేటాయించారని అన్నారు... రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనను గెలిపిస్తే ఉద్యోగ నిరుద్యోగ సమస్యలపై మండలిలో గలమెత్తుతానని అన్నారు... విద్యారంగ సమస్యలపై తనకు పూర్తిస్థాయిలో అవగాహన ఉందని వెల్లడించారు.. ప్రభుత్వం మేనిఫెస్టో లో పెట్టిన జాబ్ క్యాలెండర్ అమలుకు కృషి చేస్తానని అన్నారు.. రాష్ట్రవ్యాప్తంగా 317 జీవో తో ఉద్యోగులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని.. వారి స్థానికతను ఆధారంగా తీసుకొని సొంత జిల్లాలకు బదిలీ అయ్యే విధంగా ప్రభుత్వంతో మాట్లాడి కృషి చేస్తానని అన్నారు,.ప్రభుత్వ రంగంలోని వివిధ శాఖలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీకి కృషి చేస్తానని అన్నారు... ప్రైవేటు విద్యా సంస్థలలో పని చేస్తున్న ఉపాధ్యాయుల సంక్షేమానికి కృషి చేస్తానని.. ప్రతి ఒక్కరికి హెల్త్ కార్డులతో పాటు కనీసం ఇంటికొస్తే కనీసం పలకరించే మినిమం బేసిక్ సాలరీ అమలుకు కృషి చేస్తానని అన్నారు... ప్రైవేటు డిగ్రీ పీజీ కళాశాల యాజమాన్యాలు ఫీజు రియంబర్స్మెంట్ నిధులు విడుదల కాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారికి ప్రభుత్వం నుండి రావలసిన నిధుల బకాయిలను విడుదల చేసేందుకు కృషి చేస్తానని అన్నారు.... ప్రభుత్వ ఉద్యోగుల యొక్క డిఏల మంజూరికి తన వంతుగా కృషి చేస్తానని అన్నారు..



# ఆ విషయంలో నాకేం బాధలేదు..
# సూర్య భాయ్ మాటలే స్ఫూర్తి: ఉర్విల్ పటేల్



ఉర్విల్ పటేల్ ఇప్పుడు భారత క్రికెట్‌లో హాట్ టాపిక్‌గా మారిన ఆటగాడు. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో రికార్డు శతకం (28 బంతుల్లో) సాధించాడు. అయితే, దానికంటే ముందు ఐపీఎల్ వేలంలో ఎవరూ అతడిని తీసుకోకపోవడంతో వార్తల్లో నిలిచాడు. గత సీజన్‌లో గుజరాత్ టైటాన్స్ జట్టుకు ప్రాతినిధ్యం వహించిన ఉర్విల్ పటేల్ ఈసారి మాత్రం అన్‌సోల్డ్‌గా మిగిలిపోయాడు. సంవత్సరం కిందట విజయ్ హజారే ట్రోఫీలోనూ 41 బంతుల్లోనే సెంచరీ బాదేశాడు. దీంతో గుజరాత్ తీసుకుంది. అయితే, ఇప్పుడు జీటీ కూడా ఆసక్తి చూపించలేదు. తనను ఏ ఫ్రాంచైజీ కొనుగోలు చేయకపోవడంపై తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఉర్విల్ పటేల్ స్పందించాడు. ''నేను వేలంలో ఏదొక ధరకు సేల్ అవుతానని భావించా. కానీ, అనుకున్నట్లుగా జరగలేదు. అయితే, నా ఆట పట్ల నేను చాలా సంతృప్తిగా ఉన్నా. ఇలాగే ముందుకు సాగిపోతా. మెగా వేలం పూర్తిగా చూశా. ఎప్పుడైతే నేను అన్‌సోల్డ్‌గా మిగిలిపోయానో.. దానిని అక్కడికే వదిలేశా. నా దృష్టిని మ్యాచ్‌వైపు మళ్లించా. వేలంపై నేనేమీ నిరుత్సాహంగా లేను. అది నా చేతుల్లో లేని వ్యవహారం'' అని ఉర్విల్ వెల్లడించాడు.

**ఎన్నో టిప్స్ చెప్పాడు..**

''గత సీజన్ సమయంలో సూర్య భాయ్‌ను కలిశా. నేరుగా అతడి వద్దకు వెళ్లి మాట్లాడా. సూర్య కూడా చాలా ఆప్యాయంగా పలకరించాడు. నా భుజం మీద చేతులు వేసి మాట్లాడాడు. పద వెళ్లి మాట్లాడుకుందామన్నాడు. అప్పుడు బ్యాటింగ్‌కు సంబంధించి చాలా సూచనలు ఇచ్చాడు. 'నిర్భయంగా ఆడటం నేర్చుకో. బంతిపై దృష్టిపెట్టు. ముందు బౌలర్ యాక్షన్‌ను గమనించు. బంతిని ఎలా రిలీజ్ చేస్తున్నాడనేది పట్టేస్తే షాట్లు ఆడటం చాలా సులువు. ఎప్పుడూ ఆత్మవిశ్వాసంతో క్రీజ్‌లోకి వెళ్లాలి. మనమీద మనకు నమ్మకం ఉంటే ఫలితం కూడా సానుకూలంగా వస్తుంది' ఇవీ సూర్య భాయ్ చెప్పిన మాటలు. నేనెప్పుడూ మ్యాచ్ ఆడేందుకు క్రీజ్‌లోకి వచ్చినా ఈ మాటలను గుర్తు చేసుకుంటూనే ఉంటా. అవి నాపై అంతటి ప్రభావం చూపించాయి. బౌలర్ ఎవరనే విషయాన్ని పక్కన పెట్టేసి దూకుడుగా ఆడేందుకు స్ఫూర్తిగా నిలిచాయి'' అని ఉర్విల్ పటేల్ వ్యాఖ్యానించాడు.

# మా నుంచి కేఎల్ రాహుల్ కోరుకున్నవవే: పార్థ్ జిందాల్



ఐపీఎల్ వేలంలో కేఎల్ రాహుల్‌ను దిల్లీ క్యాపిటల్స్ రూ.14 కోట్లకు తీసుకుంది. అతడికే సారథ్య బాధ్యతలు అప్పగిస్తారనే చర్చా సాగుతోంది. లఖ్‌నవూ సూపర్ జెయింట్స్‌తో మూడేళ్లపాటు కలిసి నడిచిన కేఎల్‌ను ఆ జట్టు వదిలేసింది. ఎల్ఎస్‌జీ ఓనర్ సంజీవ్ గోయెంకా, కేఎల్ మధ్య తీవ్రస్థాయిలో సంభాషణ జరిగిన సంగతి తెలిసిందే. అప్పట్నుంచే కేఎల్ లఖ్‌నవూకు దూరమవుతాడని అంతా ఊహించారు. వ్యక్తిగత మైలురాళ్ల కంటే జట్టుకే ప్రాధాన్యం ఇచ్చే వారినే తీసుకుంటామని సంజీవ్ గోయెంకా అప్పట్లో చేసిన వ్యాఖ్యలూ వైరల్‌గా మారాయి. ఐపీఎల్ మెగా వేలంలో రాహుల్ లఖ్‌నవూ నుంచి దిల్లీకి మారిపోయాడు. ఈక్రమంలో తనపై ప్రేమ, గౌరవం ఉంటే చాలని ఓ ఇంటర్వ్యూలో రాహుల్ వ్యాఖ్యానించాడు. ఇవన్నీ సంజీవ్ గోయెంకాకు కౌంటర్‌గా చేసి ఉంటాడని క్రికెట్ పండితులు విశ్లేషిస్తున్నారు. కేఎల్ వ్యాఖ్యలపై దిల్లీ క్యాపిటల్స్ సహ యజమాని పార్థ్ జిందాల్ స్పందించారు. తమ నుంచి రాహుల్ కోరుకున్న విషయాలేంటో వెల్లడించారు. ''దిల్లీ జట్టు కేఎల్ రాహుల్‌ను దక్కించుకుంది. ఆ తర్వాత మాతో కేఎల్ మాట్లాడాడు. 'నేను కేవలం క్రికెట్ మాత్రమే ఆడతా. నాకు మీ ప్రేమ, మద్దతు, గౌరవం కావాలి. ఫ్రాంచైజీ నుంచి నేను కోరుకునేదదే. అంతకంటే మరేదీ ఆశించడం లేదు. దిల్లీ కోసం ఆడేందుకు ఆసక్తిగా ఉన్నా. తప్పకుండా విజేతగా నిలిపేందుకు ప్రయత్నిస్తా. నేను ఐపీఎల్ కప్‌ను దక్కించుకోలేదు. దిల్లీ కూడా ఇప్పటివరకు సాధించలేదు. మనం కలిసి సాదిద్దాం' అని కేఎల్ చెప్పాడు. మా ఫ్రాంచైజీతో పని చేసేందుకు అతడు ఆసక్తిగా ఉన్నాడు. నాకూ అతడు చాలా రోజుల నుంచి తెలుసు. అతడు బెంగళూరు ప్లేయర్. ఐఎస్ఎల్‌లో నేను బెంగళూరు ఎఫ్‌సీ జట్టును సొంతం చేసుకున్నా. నాతో కలిసి కొన్ని మ్యాచ్‌లు చూశాడు. కేఎల్ భార్య అతియాశెట్టి కూడా పరిచయమే. ముంబయిలో మాకు ఫ్యామిలీ ఫ్రెండ్'' అని పార్థ్ జిందాల్ తెలిపారు.



## రెండో టెస్టుకూ గిల్ దూరం!

పెర్త్: బొటన వేలి గాయానికి గురైన భారత బ్యాటర్ శుబ్‌మన్ గిల్ ఆస్ట్రేలియాతో రెండో టెస్టుకూ దూరమయ్యే సంకేతాలు కనిపిస్తున్నాయి. సిరీస్‌కు ముందు భారత జట్టు అంతర్గత మ్యాచ్‌లో గిల్ బొటన వేలికి గాయమవడంతో మొదటి టెస్టుకు అతను దూరమయ్యాడు. రెండో టెస్టుకు అందుబాటులోకి వస్తాడనుకున్న అతను.. ఇంకా కోలుకోలేదని సమాచారం. దీంతో డిసెంబరు 6న అడిలైడ్‌లో ప్రారంభమయ్యే రెండో టెస్టులోనూ (AUS vs IND) గిల్ ఆడకపోవచ్చు. శనివారం కాన్‌బెర్రాలో ఆసీస్ ప్రధాన మంత్రి ఎలెవన్‌తో ప్రారంభమయ్యే గులాబీ బంతి ప్రాక్టీస్ మ్యాచ్‌లో గిల్ ఆడట్లేదని బీసీసీఐ వర్గాలు తెలిపాయి. ''గిల్‌కు 1014 రోజుల విశ్రాంతి అవసరమని వైద్య నిపుణులు సూచించారు. దీంతో ప్రాక్టీస్ మ్యాచ్‌లో గిల్ ఆడట్లేదు. రెండో టెస్టులో కూడా అతను ఆడేది అనుమానమే. గిల్ వేలు ఏమేరకు నయమైందో చూడాలి. ఒకవేళ గాయం నుంచి కోలుకున్నా కూడా అతనికి మ్యాచ్ ప్రాక్టీస్ అవసరం'' అని బోర్డు వర్గాలు పేర్కొన్నాయి. మరోవైపు కెప్టెన్ రోహిత్ శర్మ రెండో టెస్టుకు అందుబాటులోకి వస్తుండడంతో దేవ్‌దత్ పడిక్కల్, ధ్రువ్ జురెల్‌ల్లో ఒకరు తుది జట్టుకు దూరం కాక తప్పదు.

# అటు ఆకాశం.. ఇటు పాతాళం..



పృథ్వీ షా, యశస్వి జైస్వాల్.. ఈ ఇద్దరు కుర్రాళ్లదీ సామాన్య నేపథ్యమే. టీనేజీలో ఎంతో కష్టపడ్డారు. ఆటలో ఎదిగారు. చిన్న వయసులోనే దేశవాళీ క్రికెట్లో, ఐపీఎల్‌లో క్రికెట్లో మెరిశారు. టీనేజీలోనే టీమ్‌ఇండియా గడప కూడా తొక్కారు. ఇద్దరి కెరీర్లూ అద్భుతంగా ఆరంభమయ్యాయి. కానీ కొన్నేళ్లు గడిచాక చూస్తే.. పృథ్వీ షా టీమ్‌ఇండియా ఛాయల్లో లేడు. కనీసం రంజీ జట్టులో కూడా చోటు దక్కని స్థితిలో ఉన్నాడు. ఐపీఎల్ వేలంలో అతణ్ని కొనేవారు లేరు. కానీ యశస్వి మరో సచిన్ అంటూ దిగ్గజాలతో ప్రశంసలు అందుకుంటున్నాడు. మూడు ఫార్మాట్లలో భారత జట్టుకు కీలక ఆటగాడిగా ఎదిగాడు. ఐపీఎల్‌లో అతణ్ని రాజస్థాన్ రాయల్స్ ఏకంగా రూ.18 కోట్లకు అట్టిపెట్టుకుంది. ఓవైపు ఆస్ట్రేలియాలోని ప్రతిష్ఠాత్మక పెర్త్ మైదానంలో యశస్వి భారీ శతకంతో భారత్ సాధించిన చిరస్మరణీయ విజయంలో కీలక పాత్ర పోషించిన సమయంలోనే.. పృథ్వీ ఐపీఎల్ వేలంలో అమ్ముడుపోకుండా మిగిలిపోవాల్సిన దుస్థితిని ఎదుర్కోవడం.. ఇద్దరు అపార ప్రతిభావంతులు తమ కెరీర్లను ఏ స్థితికి తీసుకెళ్లారో చెప్పడానికి నిదర్శనం.పృథ్వీతో పోలిస్తే యశస్వి నేపథ్యం ఇంకా సాధారణమైంది. క్రికెట్ కెరీర్లో ఎదగడానికి అతను పడ్డది మామూలు కష్టం కాదు. పేద కుటుంబానికి చెందిన అతను పదేళ్ల వయసులో క్రికెట్ పిచ్చితో ఇంటి నుంచి పారిపోయి ముంబయికి వచ్చేశాడు. అక్కడ నిలవనీడ లేని పరిస్థితుల్లో ఒక మైదానంలోని టెంట్లో నివసిస్తూ.. రోజంతా మైదానంలో క్రికెటర్లకు సాయం చేస్తూ, వీలు దొరికినపుడు సాధన సాగిస్తూ.. రాత్రి బతుకుతెరువు కోసం పానీపూరీలు అమ్మిన నేపథ్యం తనది. ఇంత కష్టపడి ఆటలో ఒక్కో మెట్టు ఎదిగాడు. ముంబయి తరఫున దేశవాళీ క్రికెట్లో అవకాశం సంపాదించాడు. అక్కడ సత్తా చాటి, ఐపీఎల్‌లో ఛాన్స్ పట్టేశాడు. అక్కడా మెరిసి టీమ్‌ఇండియాలోకి ప్రవేశించాడు. జూనియర్ స్థాయి నుంచి సీనియర్ జట్టుకు ఎదిగే వరకు పృథ్వీ లాంటి కథే యశస్విది కూడా. కానీ ఆ తర్వాత మాత్రం అతను భిన్నమైన దారిలో పయనించాడు. తనను అక్కడి దాకా తీసుకొచ్చిన శ్రమ, పట్టుదల, క్రమశిక్షణ అనే ఆయుధాలను అతను విడిచిపెట్టలేదు. అంతర్జాతీయ క్రికెటర్ అయ్యాక ఈ లక్షణాలు ద్విగుణీకృతం అయ్యాయి. నిరంతరం శ్రమిస్తూ, ఆట మీదే లక్ష్యం చేస్తే తప్ప అంతర్జాతీయ క్రికెట్లో ఎదగడం కష్టమని అతను నమ్మాడు. వెస్టిండీస్‌లో తన అరంగేట్రానికి ముందు, ఈ ఏడాది ఇంగ్లాండ్‌తో కఠిన సిరీస్ ముంగిట.. ఇప్పుడు ఆస్ట్రేలియా పర్యటన నేపథ్యంలో అతను ఎంత కష్టపడ్డాడో తన కోచ్‌లు కథలు కథలుగా చెబుతూ వస్తున్నారు. ఆస్ట్రేలియా సిరీస్ నేపథ్యంలో రెండు రోజుల పాటు కాంక్రీట్ పిచ్ మీద, సింథటిక్ బంతులతో రెండు రోజుల వ్యవధిలో 200 ఓవర్లు సాధన చేశాడంటే తన పట్టుదల ఎలాంటిదో అర్థమవుతుంది. ఎంత ప్రతిభ ఉన్నా.. నిరంతర సాధన మాత్రమే అంతర్జాతీయ క్రికెట్లో ఎదగడానికి తోడ్పడుతుందనే సచిన్ మాటను అక్షరాలా పాటిస్తున్న ఆటగాడు యశస్వి. అతను ఫిట్‌నెస్ విషయంలో ఎంతమాత్రం రాజీ పడట్లేదు. సాధన తప్ప వేరేది పట్టదు. కీర్తి, డబ్బు అతడి ఏకాగ్రతను ఎంతమాత్రం దెబ్బ తీయలేకపోయాయి. ఎంతకీ తరగని తన పరుగుల దాహం, తన పట్టుదల చూసి సునీల్ గావస్కర్ లాంటి దిగ్గజ ఆటగాడు కూడా ముగ్ధుడైపోయి ప్రశంసల జల్లు కురిపించాడు. సన్నీ మాత్రమే కాక ఎంతోమంది తనను ప్రశంసిస్తూ యువ క్రికెటర్లకు అతణ్ని ఒక గొప్ప ఉదాహరణగా చూపిస్తున్నారు. ''ప్రతిభ కంటే క్రమశిక్షణ ముఖ్యం'' అని పృథ్వీకి సచిన్ చెప్పిన మాటను యశస్వి మాత్రం బాగా వంటబట్టించుకున్నాడు.''ప్రతిభ కంటే క్రమశిక్షణ ముఖ్యమైంది''.. తన కెరీర్ ఆరంభంలో సచిన్ తెందుల్కర్‌ను పృథ్వీ షా కలిసినపుడు మాస్టర్ చెప్పిన మాట ఇది. సచిన్ ఆ రోజు ఆ మాట ఎందుకు అన్నాడో ఇప్పుడు పృథ్వీకి ఇప్పుడు బాగా అర్థమవుతుంటుంది. పృథ్వీ ప్రతిభ ఎలాంటిదో కొత్తగా చెప్పాల్సిన పని లేదు. సెహ్వాగ్ తరహాలో కాలు కదపకుండా అద్భుత టైమింగ్‌తో బంతిని బౌండరీకి పంపగల ప్రత్యేక నైపుణ్యం అతడి సొంతం. మైదానం నలుమూలలా షాట్లు ఆడగల షా.. ఓసారి కుదురుకున్నాడంటే బౌలర్లకు చుక్కలే. పాఠశాల క్రికెట్లో ఏకంగా 546 పరుగుల మారథాన్ ఇన్నింగ్స్‌తో వెలుగులోకి వచ్చినప్పటి నుంచి తన కెరీర్లో పైపైకి ఎదగడమే తప్ప వెనుదిరిగి చూసుకున్నది లేదు. తొలి రంజీ మ్యాచ్‌లో సెంచరీ, తొలి దులీప్ ట్రోఫీ మ్యాచ్‌లో శతకం.. ఇలా పృథ్వీ అడుగుపెట్టిన ప్రతిచోటా పరుగుల వరదే. తన నాయకత్వంలో భారత జట్టు అండర్19 ప్రపంచకప్ గెలిచింది. 18 ఏళ్లకే అతను భారత టెస్టు జట్టులో అరంగేట్రం చేశాడు. తొలి మ్యాచ్‌లోనే సెంచరీ కొట్టి సచిన్ తర్వాత అత్యంత పిన్న వయసులో అరంగ్రేట మ్యాచ్‌లో శతకం సాధించిన క్రికెటర్‌గా నిలిచాడు. ఇలా జూనియర్ స్థాయి నుంచే సచిన్ రికార్డులు బద్దలు కొడుతూ.. మరో మాస్టర్ బ్లాస్టర్ అవుతాడని పేరు తెచ్చుకున్నాడు పృథ్వీ. కానీ మధ్య తరగతి కుటుంబం నుంచి అంతర్జాతీయ క్రికెటర్‌గా ఎదగడానికి చిన్న వయసులో పడ్డ కష్టాన్ని, చూపించిన పట్టుదలను తర్వాత కూడా కొనసాగించి ఉంటే.. క్రమశిక్షణతో మెలిగి ఉంటే ఈ రోజు ప్రపంచ మేటి బ్యాటర్లలో ఒకడిగా నిలిచేవాడేమో. కానీ టీనేజీలోనే వచ్చిన పేరు ప్రఖ్యాతులు, డబ్బు అతణ్ని నిలవనీయలేదు. ఆట మీద శ్రద్ధ తగ్గింది. శరీరం మీద పట్టు తప్పింది. ఫలితంగా వేగంగా అతడి కెరీర్ పతనమైంది.ఫిట్‌నెస్ సమస్యలతో టీమ్‌ఇండియాకు దూరమయ్యాడు. తర్వాత ఫామ్ దెబ్బ తింది.

# గుకేశ్‌కు టైమొచ్చింది

సింగపూర్: ప్రతిష్ఠాత్మక ప్రపంచ చెస్ ఛాంపియన్‌షిప్. దిగ్గజం విశ్వనాథన్ ఆనంద్ తర్వాత ప్రపంచ చదరంగ టైటిల్ కైవసం చేసుకున్న రెండో భారత ఆటగాడిగా నిలవాలని దొమ్మరాజు గుకేశ్‌పై భారీ అంచనాలు. దేశం మొత్తం అతని ఆటను ఆసక్తిగా చూస్తోంది. ఈ పరిస్థితుల్లో తొలి రౌండ్లో ఓటమి, రెండో రౌండ్లో డ్రా. 0.51.5తో వెనుకంజ. మరో ఓటమి ఎదురైతే తీవ్ర ఒత్తిడిలో పడి, టైటిల్ దారి క్లిష్టంగా మారే ప్రమాదం. ఇలాంటి దశలో భారత యువ సంచలనం గుకేశ్ అదరగొట్టాడు. బుధవారం మూడో రౌండ్లో దూకుడైన ప్రదర్శనతో విజయం సాధించాడు. డింగ్ లిరెన్ (చైనా)ను 37 ఎత్తుల్లో ఓడించాడు. క్లాసికల్ విభాగంలో లిరెన్‌పై 18 ఏళ్ల గుకేశ్‌కు ఇదే తొలి విజయం. మూడు రౌండ్లు ముగిసే సరికి ఇద్దరు ఆటగాళ్లు 1.51.5తో సమానంగా నిలిచారు. తొలి రెండు రౌండ్లలో అనుభవజ్ఞుడైన 32 ఏళ్ల లిరెన్‌పై పైచేయి సాధించలేకపోయిన గుకేశ్.. మూడో రౌండ్లో మాత్రం అదరగొట్టాడు. తెల్లపావులతో ప్రత్యర్థి వ్యూహాలకు అందకుండా చకచకా ఎత్తులు వేశాడు. దీంతో స్పందించేందుకు లిరెన్ ఎక్కువ సమయం తీసుకున్నాడు. మొదట నిర్ణీత 120 నిమిషాల సమయంలో ప్రతి ఆటగాడు 40 ఎత్తులు వేయాలి. కానీ మధ్యలో లిరెన్ ఎక్కువ సమయం తీసుకునేలా గుకేశ్ తెలివిగా పావులు కదిపాడు. 13వ ఎత్తు ముగిసే సమయానికి లిరెన్ కంటే గుకేశ్ సమయం ఒక గంట అధికంగా ఉంది. చివరి 6 నిమిషాల 32 సెకన్లు ఉందనగా లిరెన్ ఇంకా 10 ఎత్తులు వేయాల్సి వచ్చింది. తర్వాతి పావును కదిపేందుకు అతను 4 నిమిషాలు వెచ్చించాడు. మిగిలిన సమయంలో 40 ఎత్తులు పూర్తి చేయలేక 37 దగ్గరే ఆగిపోయాడు. శుక్రవారం నాలుగో రౌండ్ జరుగుతుంది.



## డిసెంబరు 15న WPL 2025 సీజన్ వేలం




మహిళల ప్రీమియర్ లీగ్ (WPL) 2025 వేలం ప్రక్రియకి తేదీ ఖరారైంది. బెంగళూరు వేదికగా డిసెంబరు 15న వేలం నిర్వహించనున్నారు. ఈసారి హీథర్ నైట్, నాడిన్ డి క్లెర్క్, లారెన్ బెల్, స్నేహ్ రాణా పేర్లు వేలంలో నిలిచే వారి జాబితాలో ఉన్నట్లు తెలుస్తోంది.గుజరాత్ జెయింట్స్, దిల్లీ క్యాపిటల్స్, ముంబయి ఇండియన్స్, రాయల్ చాలెంజర్స్ బెంగళూరు, యూపీ వారియర్స్ జట్లకు తలో రూ. 15 కోట్ల బడ్జెట్ కేటాయించారు. ఇది మినీ వేలం కావడంతో ఫ్రాంచైజీలు ప్రస్తుతం తమ వద్ద ఉన్న క్రీడాకారిణులను కొనసాగించడానికే మొగ్గుచూపాయి. యూపీ వారియర్స్ 15 మందిని రిటైన్ చేసుకోగా.. మిగిలిన నాలుగు ఫ్రాంచైజీలు 14 మందిని అట్టిపెట్టుకున్నాయి.

# పంత్ - శ్రేయస్‌కు సాధ్యం కాని ఘనత..
# ఐపీఎల్ వేలంలో జితేశ్ శర్మ సొంతం



ఐపీఎల్ మెగా వేలంలో (IPL Mega Auction 2025) భారత క్రికెటర్లకు కాసుల పంట పండిన సంగతి తెలిసిందే. అత్యధికంగా రిషభ్ పంత్ (రూ. 27 కోట్లు), శ్రేయస్ అయ్యర్ (రూ. 26.75 కోట్లు), వెంకటేశ్ అయ్యర్ (రూ. 23.75 కోట్లు) భారీ మొత్తం దక్కించుకున్నారు. ఐపీఎల్‌లోనే అత్యధిక ధర సొంతం చేసుకున్న క్రికెటర్‌గా పంత్ రికార్డు సాధించాడు. కానీ, వీరందరికీ కూడా సాధ్యపడని ఓ ఘనతను భారత యువ బ్యాటర్ జితేశ్ శర్మ అందుకోవడం గమనార్హం. పైముగ్గురు కూడా సాలరీ హైక్‌లో జితేశ్ దరిదాపుల్లోకి రారు. ఎందుకంటే ఐపీఎల్ 2025 మెగా వేలంలో జితేశ్‌ను రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు సొంతం చేసుకుంది. కనీస ధర రూ.కోటితో వేలంలోకి వచ్చిన జితేశ్‌ను రూ.11 కోట్లకు ఆర్సీబీ తీసుకుంది. గతంలో పంజాబ్ కింగ్స్ ఆడినప్పుడు అతడికి వచ్చిన మొత్తం రూ.20 లక్షలు మాత్రమే. ఇప్పుడు ఏకంగా 55 రెట్లు అధికంగా రూ.11కోట్లు దక్కడం విశేషం. ఐపీఎల్‌లో ఇంత భారీ మొత్తంలో సాలరీ హైక్ సాధించిన ప్లేయర్ మరొకరు లేరు. గత రెండు ఎడిషన్లలోనూ పంజాబ్ తరఫున జితేశ్ కీలక ఇన్నింగ్స్ ఆడాడు. భారీ సిక్స్‌లు కొట్టగలిగే జితేశ్ వికెట్ కీపర్. మరోవైపు ఆర్సీబీకి దినేశ్ కార్తిక్ తర్వాత ఫినిషర్ కమ్ వికెట్ కీపర్ అవసరం చాలా వచ్చింది. ఫిల్‌సాల్ట్ ఉన్నప్పటికీ.. అతడు ఓపెనర్ కావడంతో లోయర్ ఆర్డర్‌లో జితేశ్ ప్రధాన పాత్ర పోషిస్తాడని ఆర్సీబీ వర్గాలు అంచనా వేస్తున్నాయి. అందుకే, భారీగా వెచ్చించినట్లు తెలుస్తోంది. పంజాబ్‌కు వైస్ కెప్టెన్‌గానూ వ్యవహరించాడు. శిఖర్ ధావన్, సామ్ కరన్ గైర్హాజరీలో జట్టును నడిపించిన అనుభవమూ ఉంది.

**టాప్-5లో పెరుగుదల ఎంతంటే?**

రూ.2 కోట్ల కనీస ధరతో వచ్చిన రిషభ్ పంత్‌ను లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ (రైట్ టు మ్యాచ్) రూ.27 కోట్లకు తీసుకుంది. గతంలో దిల్లీకి కెప్టెన్‌గా వ్యవహరించినప్పుడు రూ.16 కోట్లు తీసుకున్న అతడు.. ఇప్పుడు అదనంగా 11 కోట్లు అందుకోనున్నాడు. దీంతో 175 శాతం వరకు హైక్ లభించింది. శ్రేయస్ అయ్యర్ సాలరీ కూడా 200 శాతం దాటేసింది. దాదాపు రెండు రెట్లకుపైగా పెంపు ఉండటం గమనార్హం. శ్రేయస్‌కు కోల్‌కతా 2022 వేలంలో రూ.12.25 కోట్లు ఇచ్చింది. ఇప్పుడు పంజాబ్ రూ.26.75 కోట్లకు తీసుకుంది. వెంకటేశ్ అయ్యర్‌కు గతంలో ఇచ్చిన రూ.8 కోట్ల కంటే ఇప్పుడు ఏకంగా మూడు రెట్లకు పైగా (రూ.23.75 కోట్లు) కోల్‌కతా బిడ్ చేసి తీసుకుంది. అర్షదీప్ రూ.4 కోట్ల నుంచి రూ.18 కోట్లు సొంతం చేసుకున్నాడు. చాహల్ కూడా రూ.6.5 కోట్ల నుంచి రూ.18 కోట్లను దక్కించుకోవడం విశేషం.



## మొలకెత్తిన బంగాళదుంపలు తింటున్నారా? అయితే జాగ్రత్త..!

ఆలుగడ్డ (బంగాళదుంపను) మొలకెత్తిన తర్వాత దాన్ని కోసేసి చాలా మంది వండుకుని తింటుంటారు. ఏం కాదులే ఏం అవుతుందని అనుకుంటారు.
కానీ మొలకెత్తిన బంగాళాదుంపలను తినడం వల్ల కండ్లు వాపులు వచ్చే ప్రమాదం ఉందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.
బంగాళాదుంప మొలకెత్తిన తర్వాత, దాని పోషక విలువ తగ్గుతాయి.
బంగాళాదుంపలో కార్బోహైడ్రేట్లు, విటమిన్ సి వల్ల మొలకెత్తుతాయి. మొలకెత్తిన బంగాళాదుంపల్లో గ్లైకోఅల్కలాయిడ్స్ అని పిలువబడే సహజ విష సమ్మేళనాలను కలిగి ఉంటాయి.
మొలకెత్తిన బంగాళదుంపలలో సోలనిన్, చాకోనిన్ అనే రెండు గ్లైకోఅల్కలాయిడ్స్ ఉంటాయి.
వీటి వల్ల కడుపు నొప్పి, తలనొప్పి, వాంతులు, వికారం, విరేచనాలు, కడుపు నొప్పి తదితర అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంది.
మొలకెత్తిన బంగాళాదుంపలను తినడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది.
మధుమేహ వ్యాధిగ్రస్తులు మొలకెత్తిన బంగాళదుంపలను తినకూడదు.
ఒకవేళ తిన్నట్లైతే చక్కెర స్థాయి వేగంగా పెరుగుతుంది





## గీజర్ వాడుతున్నారా అయితే ఈ జాగ్రత్తలు తీసుకోండి

చాలా మందికి వేడి నీళ్లతో స్నానం చేయడం అలవాటు. దీని కోసం గీజర్ ను వాడుతుంటారు. అయితే గీజర్ వల్ల కొన్ని ప్రమాదాలు తలెత్తే అవకాశాలు ఉన్నాయి. కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం వల్ల ప్రమాదాల బారి నుంచి తప్పించుకోవచ్చు. గీజర్ తో ఎలక్ట్రిక్ షార్ట్ సర్క్యూట్ లాంటి ప్రమాదాలు సంభవించే అవకాశం ఉంది.
కాబట్టి తగిన కేర్ తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.
వేడి నీటితో స్నానం చేయాలని చాలా మంది గీజర్ ఆన్ చేసి, స్నానం చేశాక ఎక్కువసేపు అలాగే వదిలేస్తుంటారు. ఇలా చేయడం ప్రమాదకరం.
దీంతో గీజర్ చాలా హీట్ ఎక్కుతుంది. ఎలక్ట్రికల్ వైర్లు కూడా వేడెక్కి సమస్యలు తలెత్తవచ్చు. కొన్నిసార్లు గీజర్ పేలిపోవచ్చు.
గీజర్ ను ఆరునెలలు, ఏడాదికోసారి సర్వీస్ చేయించాలి. వైర్లు పాడైపోతే వెంటనే మార్చాలి.
వాల్వ్స్‌లో లీకేజీలు లేకుండా చూసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.
ట్యాంక్‌లో నీళ్లు లేప్పుడు గీజర్ ఆన్ చేస్తే పాడైపోవచ్చు.
ఇంట్లో గీజర్ ఆన్ చేసి ఉన్నప్పుడు ఎక్కువ పవర్ తీసుకునే ఇతర పరికరాలను వాడకూడదు.
హీటింగ్ ఎలిమెంట్ అరిగిపోయినా దానిపై మినరల్స్ పేరుకుపోయినా వెంటనే మార్చాలని సూచిస్తున్నారు.
ఆటోమేటిక్‌గా ప్రెజర్ రిలీజ్ చేసే సేఫ్టీ వాల్వ్ ఇన్‌స్టాల్ చేయించడం ఉత్తమం.
విద్యుత్ సరఫరాలో హెచ్చు తగ్గులు సంభవిస్తుంటే గీజర్ ఆఫ్ చేయడం మంచిది.
తుప్పు పట్టినట్లు గమనిస్తే ఆ గీజర్‌ను వాడకపోవడమే బెటర్. నీళ్లు వేడి కాగానే ఆటోమేటిగ్గా ఆఫ్ అయ్యే టైమర్ ఫీచర్ ఉన్న గీజర్‌ను వాడాలని నిపుణులు సూచిస్తున్నారు.

## వీకెండ్స్ లో వ్యాయామం.. ఎటువంటి రిజల్ట్స్ ఉంటాయి?

ప్రస్తుత ఉరుకుల, పరుగుల జీవితంలో చాలా మంది వ్యాయామం చేయడమే మరిచిపోతున్నారు.
ఎక్కడ తీరిక ఉంటుంది.
ఎలా చేయాలి వ్యాయామం అంటూ తమకు తామే సర్దిచెప్పుకుంటున్నారు.
కానీ కొంతమంది మాత్రం ఏ పని ఉన్నా శని, ఆది వారాలు చేస్తున్నారు.
అలాంటి వారు వ్యాయామం కూడా వీకెండ్స్ లో చేస్తే మంచి ప్రయోజనాలు ఉంటాయని సెంటర్స్ ఫర్ డిసీస్ కంట్రోల్ (సీడీసీ) సూచనలు చేస్తోంది.
వారంలో రోజుకు 30 నిమిషాలు నడవడం మంచిదని చెబుతున్నారు.
కాగా వీలు కానివారు వారంలో వీకెండ్స్ లలో 150 నిమిషాలు నడిచినా పర్లేదని శరీరానికి కావాల్సిన శక్తి చేకూరుతుందని నిపుణులు చెబుతున్నారు.
ఈ వారాంతపు వ్యాయామం కూడా మంచి ఫలితాలే ఇస్తున్నదని ఇటీవలి ఓ అధ్యయనం వెల్లడించింది.
ఇలా చేయడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని సెంటర్స్ ఫర్ డిసీస్ కంట్రోల్ (సీడీసీ) సూచనలు చెబుతున్నాయి.
నిత్యం వ్యాయామం చేసేవారితో పోలిస్తే.. వారాంతాల్లో వ్యాయామం చేసేవారు దాదాపు 264 వ్యాధుల బారినుంచి తప్పించుకోవచ్చని పరిశోధకులు చెబుతున్నారు.
ముఖ్యంగా రక్తపోటు, మధుమేహం, ఊబకాయం లాంటి వ్యాధులు కూడా దూరమవుతాయని అంటున్నారు





## సామ్.. అద్భుతంగా యాక్ట్ చేశావు.. : నటి పోస్ట్

నటి సమంత యాక్ట్ చేసిన సరికొత్త వెబ్ సిరీస్ 'సిటడెల్: హనీ బన్నీ'. ప్రస్తుతం ఇది అమెజాన్ ప్రైమ్ వీడియో వేదికగా స్ట్రీమింగ్‌కు అందుబాటులో ఉన్న విషయం తెలిసిందే. తాజాగా దీనిని మలయాళీ నటి పార్వతీ తిరువోతు వీక్షించారు. దీనిపై తన అభిప్రాయాన్ని తెలియజేస్తూ ఇన్‌స్టా స్టోరీస్‌లో పోస్ట్ పెట్టారు. సిరీస్ అద్భుతంగా ఉందని పేర్కొన్నారు. ఏజెంట్ హనీగా సామ్ నటనను కొనియాడారు.''ఎప్పటి నుంచో ఈ సిరీస్ చూడాలని అనుకున్నా. కాకపోతే ఆలస్యమైంది. సిరీస్ అద్భుతంగా ఉంది. దీనిని చూసి నేను ఆశ్చర్యానికి గురయ్యా. ఏజెంట్ హనీ (సమంతను ఉద్దేశించి).. నువ్వు నిజంగానే ఒక ఫైర్. అద్భుతంగా యాక్ట్ చేశావు. నిన్ను ఇలాంటి పాత్రల్లో చూస్తుంటే నాకెంతో సందడి ఉంది. ముఖ్యంగా యాక్షన్ సన్నివేశాల్లో నువ్వు అదరగొట్టేశావు'' అని పేర్కొన్నారు. దీనిపై సమంత ఆనందం వ్యక్తం చేశారు. పార్వతి పోస్ట్‌ను సామ్ చేశారు. థాంక్యూ సో మచ్ పార్వతి అని రాసుకొచ్చారు.స్పై, యాక్షన్ థ్రిల్లర్ 'సిటడెల్: హనీ బన్నీ' సిద్ధమైంది. దీనికోసం తొలిసారి సమంత, వరుణ్ ధావన్ కలిసి వర్క్ చేశారు. రాజ్ అండే డీకే తెరకెక్కించారు. అమెజాన్ ప్రైమ్ వీడియో వేదికగా స్ట్రీమింగ్ అవుతోంది. సమంత, వరుణ్ ధావన్ నటనకు సినీ ప్రముఖులు, నెటిజన్ల ప్రశంసలు దక్కాయి. హనీ పాత్రలో సమంత ఒదిగిపోయారని.. ఫైట్ సీన్స్‌లో ఆమె చక్కగా నటించారని పలువురు పేర్కొన్నారు. ఇదిలా ఉండగా, తాను ఈ ఆఫర్‌ను మొదట తిరస్కరించానని ఇటీవల ఓ ఇంటర్వ్యూలో సమంత తెలిపారు.








## అఫీషియల్.. 'పుష్ప 2' రన్‌టైమ్ ఇదే.. అత్యధిక నిడివి గల తెలుగు చిత్రాలివే!

అల్లు అర్జున్ కథానాయకుడిగా సుకుమార్ దర్శకత్వంలో రూపొందుతున్న 'పుష్ప 2: ది రూల్' డిసెంబరు 5న విడుదలకు సిద్ధమైన సంగతి తెలిసిందే. గత రెండు రోజుల నుంచి 'పుష్ప 2' రన్‌టైమ్‌పైనే సామాజిక మాధ్యమాల వేదికగా చర్చ నడుస్తోంది. కచ్చితంగా మూడున్నర గంటలు ఉంటుందని అందరూ అనుకున్నారు. కానీ, 'తగ్గేదేలే' అన్నట్లు 3 గంటలా 20 నిమిషాల 38 సెకన్ల నిడివితో సినిమా రాబోతోంది. ఇందుకు సంబంధించిన సెన్సార్ పూర్తయింది. 'పుష్ప 2'కు యూ/ఏ వచ్చినట్లు చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది.సెన్సార్ బోర్డు ఇచ్చిన ధ్రువీకరణ పత్రం ప్రకారం మొత్తం ఐదు విషయాల్లో మార్పు చేర్పులు చెప్పింది. 'రండి' అనే పదాన్ని మరొక పదంతో మార్చగా, మరో అసభ్య పదాన్ని మ్యూట్ చేయమని సూచించింది. ఇక వెంకటేశ్వర్ అనే మాటను భగవంతుడుగా మార్చమన్నది. విలన్ కాలుని హీరో నరకగా అది గాలిలో ఎగిరే సీన్, నరికిన చేతిని హీరో పట్టుకునే సన్నివేశాలను సీజీతో కవర్ చేయమని చెప్పింది. రష్మిక కథానాయికగా నటిస్తున్న మూవీకి దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. ఫహద్ ఫాజిల్ ప్రతినాయకుడిగా నటిస్తున్నారు



## 15 ఏళ్లుగా ప్రేమలో.. పెళ్లి త్వరలో

కొత్తదనం నిండిన కథల్ని ఎంచుకుంటూ.. వరుస సినిమాలతో జోరు ప్రదర్శిస్తుంది అందాల తార కీర్తి సురేశ్. మరికొద్ది రోజుల్లో 'బేబీ జాన్'తో తెరపై సందడి చేయడానికి ముస్తాబవుతోన్న ఈ భామ... త్వరలో తన ప్రియుడు ఆంటోనీతో కలిసి ఏడడుగులు వేయబోతుందని గత కొన్ని రోజులుగా వార్తలు వస్తోన్న సంగతి తెలిసిందే. ఇప్పుడు వాటన్నింటినీ నిజం చేస్తూ.. బుధవారం అధికారికంగా సామాజిక మాధ్యమాల ద్వారా పంచుకుంది కీర్తి సురేశ్. 15ఏళ్లుగా తమ బంధం కొనసాగుతోందని స్పష్టత ఇచ్చింది. ఇక ఇది జీవితాంతం కొనసాగుతుందని తెలిపింది. అంతేకాదు ఆంటోనిలోని ఆఖరి రెండక్షరాలు.. కీర్తిలోని తొలి రెండు అక్షరాలను హైలెట్ కూడా చేసింది. ఈ రెండూ కలిపే తన పెంపుడు కుక్కకు 'నైక్' అని పేరు పెట్టినట్లు అర్థమవుతోంది. ఆంటోనీది వ్యాపార కుటుంబమని.. కొచ్చి, చెన్నైలలో వ్యాపారాలున్నాయని.. స్కూల్ డేస్ నుంచి కీర్తితో పరిచయం ఉందని.. కాలేజీ రోజుల్లో ఆ పరిచయం ప్రేమగా మారిందని.. ఇప్పుడు పెద్దల అంగీకారంతో పెళ్లి పీటలెక్కనున్నారని తెలుస్తోంది. వీరి వివాహ వేడుక వచ్చే నెల రెండో వారంలో జరగనున్నట్లు ప్రచారం వినిపిస్తోంది. త్వరలోనే దీనిపైనా స్పష్టత వచ్చే అవకాశముంది.



## రిలేషన్‌షిప్.. ఎన్నో విషయాల్లో రాజీపడ్డా: అనన్యపాండే

రిలేషన్‌షిప్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు బాలీవుడ్ నటి అనన్య పాండే. ఇద్దరు వ్యక్తుల మధ్య నమ్మకం ఉంటేనే ఏ బంధమైనా బలపడుతుందని ఇటీవల ఓ పాడ్‌కాస్ట్‌లో తెలిపారు. ''గతంలో నేను రిలేషన్‌షిప్‌లో ఉన్నాను. ఎదుటి వ్యక్తి కోసం నేనెంతగానో మారాను. చాలా విషయాల్లో రాజీపడ్డా. రిలేషన్‌షిప్ ప్రారంభమైనప్పుడు ఎదుటి వ్యక్తి మెప్పు పొందడం, వారి దృష్టిని ఆకర్షించడం కోసం ఏదైనా చేయాలనిపిస్తుంది. మనం ఎంత మారినా ఫర్వాలేదనిపిస్తుంది. మనం మారుతున్నామనే విషయం మొదట్లో మనకు అర్థం కాదు. ఇది సహజంగానే ఉన్నట్లు అనిపిస్తుంది. ప్రేమలో ఉన్నప్పుడు లోపాలు తెలియవు. ఏదీ మనకు సమస్యగా అనిపించదు. ఆ బంధం నుంచి బయటకు వచ్చినప్పుడే మీకు అన్నీ అర్థమవుతాయి'' అని అనన్య తెలిపారు.రిలేషన్‌షిప్‌లో తాను నిజాయతీగా ఉంటానని ఆమె అన్నారు. ఎదుటి వ్యక్తి నుంచి కూడా అంతే నిజాయతీ లభిస్తే బాగుంటుందని తెలిపారు. తనకు కాబోయే వ్యక్తి.. అన్నివిధాలా అర్థం చేసుకునేవాడు అయి ఉండాలన్నారు. సింప్లిసిటీగా ఉండాలన్నారు. అనన్య గతంలో నటుడు ఆదిత్యరాయ్ కపూర్‌తో ప్రేమలో ఉన్నట్లు వార్తలు వచ్చాయి. ఇటీవల వీరిద్దరూ విడిపోయినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే ఆంగ్ల పత్రికల్లో వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. ఈ నేపథ్యంలో రిలేషన్‌షిప్ గురించి అనన్య చేసిన వ్యాఖ్యలు వైరల్‌గా మారాయి. ఆదిత్యరాయ్ కపూర్ గురించే ఆమె మాట్లాడుతుందని పలువురు భావిస్తున్నారు.'స్టూడెంట్ ఆఫ్ ది ఇయర్ 2'తో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టారు అనన్య పాండే. తొలి చిత్రంతోనే ఆమె గుర్తింపు సొంతం చేసుకున్నారు. లుక్స్ విషయంలో కెరీర్ ఆరంభంలో ఎన్నో విమర్శలు ఎదుర్కొన్నారు. 'లైగర్'తో ఆమె తెలుగు వారికి చేరువయ్యారు. అంచనాల మధ్య విడుదలైన ఈ సినిమా ఆశించిన ఫలితాన్ని అందుకోలేకపోయింది. ప్రస్తుతం ఆమె విభిన్న కథా చిత్రాలతో ప్రేక్షకులను అలరిస్తున్నారు. ఇటీవల ఆమె నటించిన 'సీటీఆర్ఎల్' మంచి విజయాన్ని అందుకుంది. ప్రస్తుతం ఆమె 'శంకరా' అనే సినిమా కోసం వర్క్ చేస్తున్నారు.

printed& Published &edited by Chandra shekar vippala, from Adhya publications, hyderabad, phone no... 9951121243 (Trial version)